తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
ఆదివారం
21, జూన్, 2026



# నిస్వార్థ ప్రేమకు నిలువుటద్దం నాన్న



- త్యాగానికి ప్రతిరూపం నాన్న
- నేడు (పితృ దినోత్సవం) ఫాదర్స్ డే
- హ్యాపీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు

జడ్చర్ల, జూన్ 20 (జనంసాక్షి): మన కోసం నిరంతరం శ్రమించే నిస్వార్థ జీవి నాన్న. తనలోని బాధను బయటపడనివ్వకుండా, కుటుంబ బాధ్యతలను తన భుజాలపై వేసుకుని నడిపించే గొప్ప వ్యక్తి నాన్న. మనం ఆకాశంలో ఎగిరే గాలిపటం అయితే, మనల్ని ఎగిరేసేది అమ్మ.. ఆ రెండింటినీ గాలిలో స్థిరంగా ఉంచే 'దారం' నాన్న. ఆ దారం కంటికి కనిపించనట్లే, నాన్న ప్రేమ కూడా చాలావరకు బయటకు కనిపించదు.

**తల్లికి ఉన్నంత గుర్తింపు తండ్రికి లభించలేదా?**

సమాజంలో తల్లికి ఉన్నంత గుర్తింపు, కీర్తి తండ్రికి లభించడం లేదనే వాదన ఎప్పటి నుంచో ఉంది. కవిత్వం నుండి సినిమా వరకు తల్లి గొప్పతనాన్ని చాటినట్లుగా, తండ్రి పాత్రను తగినంతగా గుర్తించలేదనే భావన ఉంది. అయితే, తండ్రి త్యాగాలను గుర్తించి, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోవడానికే 'ఫాదర్స్ డే' (పితృ దినోత్సవం) ఉద్దేశించబడింది.

**ఫాదర్స్ డే వెనుక ఉన్న స్ఫూర్తి...**

ప్రతి సంవత్సరం జూన్ 3వ ఆదివారం ఫాదర్స్ డే జరుపుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయం అమెరికాలో మొదలైంది. సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ, తన తండ్రి విలియం జాక్సన్ స్మార్ట్ జ్ఞాపకార్థం దీనిని ప్రారంభించారు. ఆరుగురు పిల్లలను ఎంతో కష్టపడి పెంచి పెద్ద చేసిన తన తండ్రి త్యాగాలను చూసిన ఆమె, తండ్రుల కోసం కూడా ఒక ప్రత్యేక రోజు ఉండాలని బలంగా ఆకాంక్షించారు. దీని ఫలితంగా, 1910 జూన్ 3వ ఆదివారం వాషింగ్టన్ యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్‌లో మొదటిసారిగా ఫాదర్స్ డే వేడుకలు జరిగాయి. అప్పటి నుండి అమెరికాతో పాటు భారతదేశంలో కూడా తండ్రుల త్యాగాలను స్మరించుకుంటూ, ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు.

**నేటి తరం బాధ్యత...**

కేవలం ఒక రోజు మాత్రమే తండ్రిని గుర్తు చేసుకోవడం కాకుండా, మన భవిష్యత్తు కోసం నిరంతరం కష్టపడే నాన్నకు, వృద్ధాప్యంలో తోడుగా నిలవడం ప్రతి బిడ్డ ప్రథమ కర్తవ్యం. నాన్నకు ప్రేమతో, నాన్న పట్ల మీకున్న గౌరవాన్ని, ప్రేమను తెలియజేయడానికి ఈ పితృ దినోత్సవం ఒక చక్కని అవకాశం.

ఈ సందర్భంగా లోకంలోని తండ్రులందరికీ 'హ్యాపీ ఫాదర్స్ డే' శుభాకాంక్షలు.

# బిజెపి అరాచక పాలనలో రాజ్యాంగంపై దాడి : త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్

- మనువాద అమలుకే కేంద్రం కుట్రలు...
- బిజెపిని తిప్పికొట్టేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి....
- వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల్లో త్రిపుర మాజీ సీఎం, వామపక్ష నేతల ధ్వజం



మహబూబ్‌నగర్ ప్రతినిధి జూన్ 20 (జనంసాక్షి): దేశంలో మనువాదాన్ని అమలు చేసే కుట్రలో భాగంగా రాజ్యాంగంపై తీవ్రస్థాయిలో దాడి జరుగుతోందని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ డైరెక్షన్‌లో బిజెపి దేశంలో అరాచక పాలన సాగిస్తోందని ఆయన మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబీసీ గ్రౌండ్‌లో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాణిక్ సర్కార్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిబిఐ, ఈడి వంటి స్వతంత్ర సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆయా సంస్థలను ఆయుధాలుగా మార్చుకొని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే దేశంలో కులాలు, మతాల మధ్య బిజెపి చిచ్చు పెడుతోందని దుయ్యబట్టారు. గత ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన స్పష్టం చేశారు.వ్యవస్థలను ప్రభావితం చేసి అధికారంలోకి..ఎన్నికల కమిషన్, న్యాయ వ్యవస్థలను సైతం ప్రభావితం చేసి, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వచ్చిందని మాణిక్ సర్కార్ సంచలన ఆరోపణలు చేశారు. త్రిపురలో 2018 ఎన్నికలకు ముందు వామపక్ష ప్రభుత్వం పేదల పక్షాన ఎంతో అద్భుతంగా పనిచేసిందని గుర్తుచేశారు. అయితే, అక్కడ వామపక్ష ప్రభుత్వాన్ని ఓడించేందుకు చేతగాక కాంగ్రెస్ పార్టీ బిజెపితో చేతులు కలిపిందని విమర్శించారు. కాంగ్రెస్ తనకున్న 42 శాతం ఓట్లలో 40 శాతాన్ని బిజెపికి బదిలీ అయ్యేలా ప్లాన్ చేసి, బిజెపి అధికారంలోకి వచ్చేలా కుట్రలు చేసిందని ఆయన ధ్వజమెత్తారు. త్రిపుర ప్రజలు సరిహద్దులు దాటి వలసలు వెళ్లేలా బిజెపి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇలాంటి పరిస్థితిని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తీసుకువచ్చేందుకు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఐక్య పోరాటాలకు పిలుపు.. బిజెపి దేశంలో చేస్తున్న విషపూరితమైన ప్రయత్నాలను అన్ని వర్గాల ప్రజలు తిప్పికొట్టేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సభ పిలుపునిచ్చింది. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు, ఇతర రంగాల కార్మికులతో పాటు ఉద్యోగులు, యువత సమరశీల పోరాటాలు చేసి హక్కులను కాపాడుకోవాలని, రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ప్రతిఘటించాలని నేతలు కోరారు.ఈ బహిరంగ సభలో రాజ్యాంగ సభ సభ్యుడు శివరాజ్‌సింగ్, మాజీ ఎంపీలు మధు, తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి (జాన్‌వెస్లీ), వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నాగయ్య, వెంకట్రాములు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్, ఎ. రాములు, కిల్లె గోపాల్, కురుమూర్తి, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# నేడు జరుగనున్న నీట్-2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహణ

- పరీక్షా కేంద్రం గేట్లు మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత మూసివేత
- నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్ టి.సి.బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం
- అభ్యర్థులు జూన్ 21 న పరీక్ష కు జారీ చేసిన అడ్మిట్ కార్డ్ తీసుకురావాలి
- సెల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకురావటానికి అనుమతి లేదు
- నీట్ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ బ్యూరో జూన్20(జనంసాక్షి): నేడు జరుగనున్న నీట్–2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు జూన్ 2న నీట్ పరీక్ష నిర్వహణ నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్.పి డి.జానకి తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పరీక్షల నిర్వహణలో భాగంగా సంబంధిత శాఖల అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 13 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4291 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా, ఎటువంటి అంతరాయాలు కలగకుండా అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ,నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్/అడ్మిట్ కార్డ్‌లో పొందుపరిచిన అన్ని సూచనలు తప్పనిసరిగా చదివి, అందులో పేర్కొన్న నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. పరీక్ష రోజున ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అభ్యర్థులు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి లొకేషన్ తెలుసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, బుక్ స్టాళ్లు/బుక్ సెంటర్లు పరీక్ష సమయాల్లో మూసివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**విద్యార్థులు తప్పనిసరిగా:**

అడ్మిట్ కార్డు / హాల్ టికెట్

చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడీ ప్రూఫ్, వెంట తీసుకురావాలని తెలిపారు. వీటి పరిశీలన లేకుండా ఏ అభ్యర్థినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. ఎన్ టి ఎ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డులో కేటాయించిన స్థలంలో పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను అతికించి తీసుకురావాలని సూచించారు.

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కనీసం 2 గంటల ముందుగానే చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, 1:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరినీ అనుమతించరని స్పష్టం చేశారు.

**పరీక్షా కేంద్రాలలో ప్రవేశ సమయంలో:**

బయోమెట్రిక్ హాజరు నమోదు

ఫేస్ వెరిఫికేషన్

ఫ్రిస్కింగ్ / భద్రతా తనిఖీలు

తప్పనిసరిగా నిర్వహించబడతాయని తెలిపారు.

అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, పుస్తకాలు, నోట్స్, స్టడీ మెటీరియల్ వంటి నిషేధిత వస్తువులు తీసుకురాకూడదని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,డి.ఆర్.ఓ. ఏ.నిర్మల, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్, నోడల్ అధికారి సురేందర్ పాల్గొన్నారు

# లోక్ అదాలత్‌లో 5,264 కేసుల పరిష్కారం




వనపర్తి బ్యూరో, జూన్20 (జనంసాక్షి): జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం వనపర్తి ,ఆత్మకూరు కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 5,264 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టుల పరిధిలో 11 సివిల్ కేసులు, 1,527 క్రిమినల్ కేసులు, 3,726 ప్రీ–లిటిగేషన్ కేసులు పరిష్కరించబడినట్లు తెలిపారు. ప్రజలు తమ వివాదాలను సత్వరంగా, సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లు సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టి. కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అశ్విని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, డీఎస్పీ గిరిధర్ రావు, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ రెడ్డి గారిని పరామర్శించిన విజయుడు



**ఎర్రవల్లి, జూన్ 20(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ ఎర్రవల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి గత కొన్ని రోజుల కిందట యాక్సిడెంట్ కారణంగా అనారోగ్యంతో కర్నూలు జిల్లా కేంద్రం లో చికిత్స చేయించుకొని అనంతరం ఆయన సొంత గ్రామానికి చేరుకున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఆలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు విజయుడు వెంకటేశ్వర్ రెడ్డి గ్రామానికి చేరుకొని ఆయనను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్**



**సదాశివపేట, జూన్ 20 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం మండల పరిధి వెంకటాపురం గ్రామంలోని వెంకటచల దివ్య క్షేత్రం ఆవరణలో గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "మొక్క నాటుదాం భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశాన్ని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్య దర్శి ఇమ్రాన్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు యోహాన్, జనార్ధన్, నవీన్, నర్సింలు, మాజీ సర్పంచ్ కృష్ణ,నాయకులు ఖలీల్, పి. శ్రీనివాస్ రెడ్డి, హరికాంత్, మల్లేశం, రాజేష్, అప్పి పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి: ఎమ్మార్వో కార్తీక్ కుమార్



**వెల్దండ, జూన్ 20 (జనంసాక్షి):** ఓటరు జాబితాలో ఎలాంటి తప్పి దాలకు తావులేకుండా సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేం దుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ. ఆర్)-2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని వెల్దండ తహసిల్దార్ బీశ్వ కార్తీక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం వెల్దండ మం డల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బూతు లెవెల్ ఆఫీసర్లకు, బి.ఎల్.ఏలకు సర్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బిఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమ రేషన్ ఫారాలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అహ్మద్ అలీ, ఆర్ఐ శంకర్ నాయక్, శిక్షకులు శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల బిఎల్వోలు, బిఎల్ఎలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత వైపు ప్రయాణించాలి..

**- ఎంపీడీవో రాజీరెడ్డి**

**నిజాంపేట, జూన్ 20 (జనంసాక్షి):**



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండి, ప్రతి ఒక్కరు స్వచత వైపు సాగాలని ఎంపీడీవో రాజీరెడ్డి అన్నారు. నిజాంపేట మండలం నగరం గ్రామంలో శనివారం నాలుగు రకాల చెత్తలైన తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక హానికర చెత్త ల పై అవగాహన కల్పించారు. అలాగే ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, సర్పంచ్ సుశీల సురేష్, ఉపసర్పంచ్ నాజం, గ్రామస్తులు ఉన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**నాగర్‌కర్నూల్, జూన్ 20 (జనంసాక్షి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూని యన్ మాజీ నేత కామ్రేడ్ తారకానాథ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ ఆశ్రమంలో ఎస్బీఐ బ్యాంక్ ఉద్యోగులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్బీఐ యూనియన్ మాజీనేత తారక్‌నాథ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు కావలసిన బియ్యం, నూనె, పప్పు ఇతర అన్ని నిత్యవసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు, వట్టెం, ఐతోల్, తెలకపల్లి, బిజినపల్లి, ఉయ్యాలవాడ, మంగనూర్ శాఖల లోకల్ సెక్రెటరీస్, స్టాఫ్, జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధన్వాడ కస్తూర్బా బాలికల విద్యాలయంలో వంట మాస్టర్, అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ధన్వాడ, జూన్ 20 (జనంసాక్షి):** ధన్వాడ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 1 వంట మాస్టర్( మహిళ), 2 అసిస్టెంట్ వంట మాస్టర్( మహిళ) పోస్టుల భర్తీ కోసం అర్హులైన వారి నుంచి దరకాస్తులు ఆహ్వానిస్తునట్లు మండల విద్యాధికారి గాయత్రి తెలిపారు. విద్యార్హత పదవ తరగతి పూర్తిచేసి ఉండాలి. అర్హులైన వారు ఈనెల 22వ తేదీ (సోమవారం) నుండి 24వ తేదీ (బుధవారం) సాయంత్రం 4 గంటల లోపు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అధిక వివరాలకు 8179119848 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## మాజి సర్పంచ్ అనసూయమ్మ వర్ధంతి పురస్కరించుకొని విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**శ్రీరంగాపూర్, జూన్ 20 (జనంసాక్షి):**



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటి పాముల గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్‌లోని విద్యార్థులకు మాజి సర్పంచ్ అనసూయమ్మ గారి 2వ వర్ధంతి సంద ర్భముగా గ్రామంలోని వార్డు సభ్యులు గోవింద్, పెద్దలు విద్యార్థులకు పలకలు, గణితం కంపాసెస్, పెన్నులు, ఎరెజర్లు, స్కేల్‌లూ, పెన్సిల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ చంద్రయ్య మాట్లాడాడు. గ్రామపెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్చండి వారిభవిష్యత్తును తీర్చిద్దితామన్నారు .మాజీ సర్పంచ్ అనసూయమ్మ వర్ధంతి సందర్భంగా గ్రామ పెద్దలు విద్యార్థులకు పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమం కింద వార్డు సభ్యులు గోవింద్, మత్స్య సంఘం అధ్యక్షుడు శంకరయ్య, వెంకన్న, గోపాల్, బోయ శ్రీను, గంధం విష్ణు, చంద్రియాగ్, టిపి ఆర్టియు జిల్లానాయకుడు బి.శ్రీను,పాఠశాల ఉపాధ్యాయులు పాలుగొన్నారు.

# ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

**- శివరాజు పటేల్‌కు రక్షణ కల్పించాలి**

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్**



**మక్తల్, జూన్ 20 (జనంసాక్షి):** కృష్ణ మండలంలో ఇసుక మాఫియా రాత్రి అనగా పగులనగా విచ్చల విడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా దానిని అడ్డుకున్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శివరాజ్ పటేల్ కు ఫోను చేసి బెదిరించిన సురేష్ రెడ్డి, ఈసప్ప, భీమనులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణ, మాగనూరు, మక్తల్, ఊట్కూరు మండలంలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా గత రెండున్నర సంవత్సరాల నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఇసుక మాఫి యా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోయాయని ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుక మాఫియా నారాయణపేట, మహబూబ్‌గర్, హైదరాబాద్ పక్క రాష్ట్రంలోని కర్ణాటక రాయచూరు తరలించడం జరుగుతుందని దీనిని అడ్డుకుంటున్నటు వంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులను బెదిరించడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో దాదాపు రెండున్నర సంవత్సరాల నుంచి జాతీయ రహదారిపై ఎక్కడ చూసినా ఇసుక టిప్పర్లు దర్శనం ఇవ్వడం జరుగు తుందని ఆయన అన్నారు. అక్రమంగా ఇసుక అను మతులను తీసుకొచ్చి ఒకటికి పది ఇంతలా అక్రమ రవాణాను చేయడము జరుగుతుందని దీనిపట్ల అధి కారుల ఉదాసీన వైఖరి వహించడం వలన మాఫియా ఆటలు కొన సాగుతున్నాయని ఆయన తెలిపారు.

ప్రతినిత్యం మక్తల్ మండలం నుంచి ఓవర్ లోడు వేసుకునే టిప్పర్లు అతివేగంతో వెళ్లడం వలన ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలో ఉన్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం పట్ల ఆయన తీవ్రంగా విమర్శించారు.

టిఆర్ఎస్ పార్టీ నాయకుడు శివరాజ్ పటేల్ ను బెదిరించిన దుండగులను పై వెంటనే చర్య తీసుకోకపోతే నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ పరంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ప్రైవెట్ పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణపై ఏమ్ఈఓకు వినతి పత్రం




**నర్వ, జూన్20 (జనంసాక్షి):** మండల కేంద్రంలో విద్యాధికారి కార్యాలయంలొ,ప్రైవెట్ పాఠ శాలలో అధిక పీజులు వసూలు చేస్తున్నారని మండలంలో అన్ని పాఠశాలల్లో ఏతరగతికి ఎంత వసూలు చేస్తున్నారు అని పూర్తి విషయాలు తెలుసుకొని పేదలకు భారం పడకుండా, అధిక పీజులను నియంత్రంచాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించా లని, పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉన్నప్పటికి ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులకు సరిఐన బోధన అందకా ప్రైవెట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారని,ఇసారైన వాలింటర్ల నియామకం చేపట్టి నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదానికి సహకరించగలరని,బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మండల ఏమ్ఇఓ రాంరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మ్యాదరి శంకర్,కల్వాల్ గోపి కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజా రెడ్డి,డీకే.జనార్దన్ లంకల్,వాస వెంకటేష్ మహేష్ గౌడ్,కొత్తపల్లి అశోక్ పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికైన యువకుడికి సన్మానం



**గుండుమాల్, జూన్ 20 (జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని బోగారం గ్రామంలో అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికైన యువకునికి శనివారం గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్ సన్మానించారు. శ్రీనివాస్, లక్ష్మి దంపతుల కుమారుడు ఎద్దు బాలరాజ్ అగ్నివీర్ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, దేశ రక్షణ దళాల్లో ఉద్యోగం సాధించడం గౌరవప్రదమని తమ గ్రామానికి గర్వకారణమని, భవిష్యతులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ సర్పంచ్, యువకులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమం గ్రామస్తులందరిలో స్ఫూర్తిని నింపింది.

## బోయిన్‌పల్లి తాండా రోడ్డును వెంటనే పూర్తిచేయాలి

**- కలెక్టరేట్‌లో వినతి**



**నారాయణపేట, జూన్ 20 (జనంసాక్షి):** నారాయణపేట మండలం బోయిన్‌పల్లి నుండి బోయిన్‌పల్లి తండా బిటి రోడ్డు చాలా కాలంగా నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఈ రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ తాండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్ కి గ్రామ ప్రజలు అందరూ కలసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు దేవమ్మ, కళ్యా నాయక్, రవినాయ క్,శంకర్, కృష్ణ, తుల్చ, గోపాల్,గంగ్య, లోక్య, ఆటో హన్మంతు,చందర్,వెంకటేష్, పాండు, సునీల్, వెంక్య, బుగ్గమ్మ, మాణిక్యమ్మ,దేవమ్మ, చంద్ర మ్మ, శాంతమ్మ, పార్వతమ్మ, బుజ్జమ్మ మహిళలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభకు బయలుదేరిన మండల నాయకులు



**వీపనగండ్ల, జూన్ 21 (జనంసాక్షి):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టిన మహాసభకు వీపనగండ్ల మండల నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి విబిజి రామ్‌జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని అన్నారు.ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామీ పనులలో రెండుసార్లు ఫోటో దిగే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలకు కూలి రేట్లు పెంచాలని,పనులు జరిగే ప్రదేశాలలో అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు జక్కుల ఆశన్న,నక్క ఈశ్వర్,నక్క ఆంజనేయులు, బత్తుల రాముడు, తిరుపతయ్య,రామకృష్ణ,నవీన్, నీలోత్పల్ తదితరులు వ్యవసాయ కార్మిక సంఘం 4వ మహాసభకు బయలుదేరారు.

## విష్ణు ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు




**నర్సాపూర్, జూన్ 20 (జనంసాక్షి):** నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాల అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఒకరోజు ముందుగానే శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రార్థనాగీతంతో ప్రారంభించడం జరిగింది. తరువాత విద్యార్థుల చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా యోగా గురువు జి. ప్రవీణ్ రెడ్డి , బివిఆర్‌ఐటి పి.డి మాధవి విద్యార్థులకు యోగ ప్రాముఖ్యతను వివరించి, వివిధ యోగాసనాలను చేయించారు. తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ యోగ విశిష్టత గురించి ప్రసంగించారు. పాఠశాల ఏ.ఓ. సురేష్ ఇతర ఉపాధ్యాయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గద్వాల ట్రాఫిక్ వింగ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, జూన్ 20 (జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు శనివారము గద్వాల టౌన్ ట్రాఫిక్ వింగ్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ వింగ్ పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, సిబ్బంది విధుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ట్రాఫిక్ సిబ్బందితో నేరుగా మాట్లాడి వారి బాధ్యతలు, రోజువారీ విధుల గురించి ఆరా తీశారు. ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బాలచంద్రుడిని రోజువారీ డ్యూటీల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అడిగి తెలుసుకున్న ఎస్పీ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ట్రాఫిక్ విభాగం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసుల ఆటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్, యూనిఫాం ధరించే తీరు, క్రమశిక్షణ నేరుగా పోలీస్ శాఖ ప్రతిష్ఠను ప్రతిబింబిస్తాయని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే విధంగా ట్రాఫిక్‌వింగ్ పరిసరాలను ఎల్ల ప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి



సిబ్బంది తమకు కేటాయించిన ట్రాఫిక్ పాయింట్లలోనే అప్రమత్తంగా విధులు నిర్వ హించాలని ఆదేశించారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తూ, రోడ్డు వినియోగదారులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, ఆర్.ఎస్.ఐ. బాలచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేటలో ముమ్మరంగా సంపర్క్ అభియాన్

**నారాయణపేట, జూన్ 20 (జనంసాక్షి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి నాయకత్వం వహిస్తూ విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయ కత్వం పిలుపు మేరకు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు నాగురావు నామాజీ ఆధ్వర్యంలో ముమ్మరం గా నారాయణపేట పట్టణంలో సంపర్క్ అభియాన్ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ మేధా వులు, విశిష్ట వ్యక్తులు, సమాజంలో గౌరవ నీయ స్థానంలో ఉన్న పెద్దలను కలిసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం,దేశ భద్రత, సాంస్కృతిక పునరుజ్జీవనం, ధర్మ పరిరక్షణ, భారతదేశ అంతర్జాతీయ ప్రతిష్ఠ పెరిగిన విధానాన్ని వివరించారు. పట్టణంలోని 10వ వార్డుకు చెందిన ప్రముఖ రిటైర్డ్ ఉపాధ్యాయులు పోలప్పని కలిసి, కేంద్ర ప్రభు త్వం చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదు పాయాల అభివృద్ధి, రైతు లు,మహిళలు, యువత, పేదల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంత రం సంబంధిత పుస్తకాలు, కరప త్రాలను అందజేసి వారి ఆశీర్వా దాలను పొందారు.అదేవిధంగా ఈనెల 21న నారాయణపేట పట్టణంలో నిర్వహించబడ నున్న మేధావుల సమా వేశానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మహబూబ్‌నగర్ పార్లమెం ట్ సభ్యురాలు డీకే అరుణ పాల్గొనే కార్యక్ర మానికి హాజరు కావాలని పోలప్పని ఆహ్వానిం చారు. అనంతరం రిటైర్డ్ టెలికాం శాఖ అధికారి అనంతశయన స్వామి దేవాలయ అర్చకులు రఘుప్రేమాచార్య జోషిని కలిసి ప్రత్యేక



పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భారతదేశ భద్రత, ధర్మస్థాపన కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరింత శక్తి, సామర్థ్యాలు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంల పార్టీ నాయకులు శ్రీపాద కులకర్ణి ,మాజీ కౌన్సిలర్ కృష్ణ , ఉషేసప్ప, పాండు,సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కిరణ్ ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడుగడుగులోనూ నాన్న చూపిన మార్గమే

**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**




**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 27 (జనంసాక్షి):** నా ప్రతి అడుగు, నా ఎదుగుదలలో మా నాన్న కొండల్రావు పాత్ర మరువలేనిదని... పెద్దగా ఆర్థిక స్థోమత లేకపోయినా, విద్యే పిల్లలకు ఇవ్వగలిగే గొప్ప ఆస్తి అనే నమ్మకంతో ముగ్గురు పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివించి ఉన్నత స్థానాలకు చేర్చారు మా నాన్న జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు . ఫాదర్స్ డే ప్రెస్ పురస్కరించుకొని ఎస్పీ మాట్లాడుతూ నేడు మేము ముగ్గురం జీవితంలో స్థిరపడగలిగామంటే, అది ఆయన త్యాగం, కృషి, విలువలు, క్రమశిక్షణల ఫలితమే అన్నారు. నాన్న గణిత ఉపాధ్యాయుడు కావడంతో లెక్కల్లో ఎలాంటి సందేహం వచ్చినా ఎంతో ఓర్పుతో వివరించేవారు. గణితం మాత్రమే కాదు, జీవితంలో ఎలా ఆలోచించాలి, ఎలా ముందుకు సాగాలనే విషయాలను కూడా నేర్పించారు. ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించేలా చిన్నప్పటి నుంచే బలమైన పునాది వేశారు. ఆయన నేర్పిన గణితమే నాకు ఉన్నత చదువుల్లోనూ, పోటీ పరీక్షల్లోనూ ఎంతో ఉపయోగపడింది. గ్రూప్ పరీక్షల్లో గణితంలో 150 మార్కులకు గాను 149 మార్కులు సాధించడం వెనుక ఆయన అందించిన శిక్షణే కారణం. పరీక్షలకు, ఇంటర్వ్యూలకు వెళ్లే ప్రతిసారీ నేను కంగారు పడేవాడిని. కానీ నాన్న మాత్రం ఎప్పుడూ నాలో ధైర్యాన్ని నింపేవారు. నువ్వు కష్టపడ్డావు... విజయం తప్పకుండా నీదే అని చెప్పిన ఆయన మాటలు నాకు అపారమైన ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చేవి. నేను గ్రూప్--1 అధికారిగా ఎంపికైన రోజు ఆయన ముఖంలో కనిపించిన ఆనందం, గర్వం నా జీవితంలో ఎప్పటికీ చెరిగిపోని జ్ఞాపకం. నేడు నేను వేసే ప్రతి అడుగులోనూ ఆయన చూపిన మార్గదర్శకత్వం, నేర్పిన విలువలు, క్రమశిక్షణే నాకు దిక్సూచిగా నిలిచాయి. నేను సాధించిన ప్రతి విజయంపై మొదటి హక్కు ఆయనదే.

అయితే నా హృదయంలో ఎప్పటికీ తీరని ఒక బాధ ఉంది. నేను జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి ప్రజలకు సేవ చేస్తున్న దృశ్యాన్ని మా నాన్న తన కళ్లారా చూడలేకపోయారు. తన కొడుకు జిల్లా ఎస్పీ అయ్యాడనే గర్వంతో ఆయన చిరునవ్వును మరోసారి చూడలేకపోయాను. ఆ ఆనందాన్ని ఆయనతో పంచుకోలేకపోయాననే లోటు నన్ను ఇప్పటికీ కలిచివేస్తూనే ఉంటుంది. ఆయన భౌతికంగా నాతో లేకపోయినా, ఆయన ఆశీస్సులు నా వెన్నంటే ఉన్నాయి. ఆయన నేర్పిన విలువలు నా ప్రతి నిర్ణయంలో కనిపిస్తాయి. నేను వేసే ప్రతి మంచి అడుగు, నేను సాధించే ప్రతి విజయం... అన్నీ మా నాన్నకు అంకితమే.

# రాజకీయాలు వద్దు, నిర్వాసితులు బాగుపడటమే ధ్యేయం

**- మాజీ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల, జూన్ 20 (జనంసాక్షి):** ఉదండాపూర్ ప్రాజెక్టు విషయంలో రాజకీయాలకు తావులేకుండా, నిర్వాసితులు బాగుపడటమే తమ ప్రధాన ధ్యేయమని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఉదండాపూర్ ప్రాజెక్టు పనుల ఆలస్యం, భూసేకరణ ప్యాకేజీలు, రాష్ట్రంలోని ప్రస్తుత రైతు సమస్యలపై కీలక వ్యాఖ్యలు చేశారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు జిల్లా ప్రజలకు ఒక వరం అని, తెలంగాణ ఏర్పడిన తర్వాత చేపట్టిన మొట్టమొదటి ఇరిగేషన్ ప్రాజెక్టు అని గుర్తుచేశారు. ఉదండాపూర్ ప్రాజెక్టును మూడు ప్యాకేజీలుగా చేపట్టామని, రైతుల ప్రయోజనం కోసం కొన్ని పనులు ఆలస్యంగా ప్రారంభించాల్సి వచ్చిందని తెలిపారు. 2019లో ప్రారంభమైన పనులకు సంబంధించి, కరోనా కాలం మినహాయిస్తే కేవలం రెండున్నర ఏళ్లలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ. 5 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు భూసేకరణ ప్యాకేజీని రూ. 11 లక్షల నుంచి రూ. 16.30 లక్షలకు పెంచామని, ఇది ప్రజల కోసం స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయమని తెలిపారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రూ. 25 లక్షలు ఇస్తామని చెప్పి, కనీసం రూపాయి కూడా పెంచలేదని, సింగిల్ ప్యాకేజీల పేరుతో కొందరికే పరిమితం చేస్తున్నారని ఆరోపించారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీని జడ్చర్లలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దామని, అక్కడ గజం ధర రూ. 30 వేలకు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మేమే మొత్తం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇచ్చేవాళ్లమని, అప్పుడు మంజూరైన రూ. 70 కోట్లు కూడా విడుదలకు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. గతంలో కాంగ్రెస్ నాయకులే కేసులు వేసి ప్రాజెక్టును అడ్డుకున్నారని, ఇప్పుడు వారే పూర్తి చేయలేదని విమర్శించడం విడ్డూరమని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం 45వేల చెరువులను బాగు చేసిందని, 24 గంటల ఉచిత విద్యుత్తును, రైతుబంధు పథకం ద్వారా 11 విడతల్లో రూ. 72 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని లక్ష్మారెడ్డి గుర్తుచేశారు. రైతు బీమా ద్వారా వారం రోజుల్లోనే రూ. 5 లక్షల సహాయం అందజేశామని, 8 వేల కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసిందని చెప్పారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రూ. 15 వేలు ఇస్తామని చెప్పి రూ. 12 వేలకు కుదించారని, పంటను కొనే దిక్కు లేదని, గన్నీ బ్యాగులు, లారీలు లేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రైతులను నట్టేట ముంచుతున్నాయని విమర్శించారు. పంటల సాగు, కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి రైతులను, నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసానికి నిదర్శనం

**- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన గోడిగర్‌పల్లి ఉపసర్పంచ్ పాండు**



**మొగుడంపల్లి, జూన్ 20 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనే విశ్వాసానికి నిదర్శనంగా గోడిగర్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ పాండు తన పిల్లలను ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఆయన నిర్ణయాన్ని గ్రామ సర్పంచ్, ప్రజలు, విద్యావేత్తలు అభినందించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పాండు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఆధునిక బోధనా విధానాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా తాను తీసుకున్న ఈ నిర్ణయం ఇతర తల్లిదండ్రులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ఇది మంచి సందేశంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రజాప్రతినిధులు ముందుండి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని నాయకుడు ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రభుత్వ విద్యాభివృద్ధికి మరింత ఊతమిస్తాయని ఆయన అన్నారు.

# కొండాపూర్ ఎంఆర్సీలో ప్రధానోపాధ్యాయుల సమావేశం

**- 2026-27 విద్యా సంవత్సర కార్యాచరణ ప్రణాళికపై విస్తృత చర్చ**



**సంగారెడ్డి, జూన్20 (జనంసాక్షి):** మండల వనరుల కేంద్రం (ఎంఆర్సి), కొండాపూర్‌లో శనివారం మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్ )పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంపు, నాణ్యమైన విద్య అందించడం, మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతమైన అమలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్స్ పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ... ప్రతి ఉపాధ్యాయుడు ఉదయం 9 గంటలలోపు పాఠశాలకు చేరుకొని ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశం అనంతరం పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయుటకు లాంగ్ నోట్‌బుక్స్‌ను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో కొండాపూర్ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జాతీయ లోక్ అదాలత్

**సంగారెడ్డి, జూన్ 20 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం, పెండింగ్ కేసులను తగ్గించడం, పరస్పర రాజీ ద్వారా వివాదాలను పరిష్కరించడం లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాజీ చేయదగిన కుటుంబ కలహాలు, బ్యాంకు లావాదేవీలు తదితర కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్రటరీ ప్రశాంతును సన్మానించిన పంచాయతీ పాలకవర్గం



**కొల్చారం, జూన్ 20 (జనంసాక్షి):** కొల్చారం గ్రామపంచాయతీ నూతనంగా సెక్రెటరీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బాడీ మీటింగ్ కావడంతో సెక్యూరిటీ ప్రశాంత్ కు గ్రామ సర్పంచ్ దేవన్నగారి శేఖర్ ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపిలు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణ అంజనిపుత్ర, వనమాల రాణి శ్రీధర్, చింతల లక్ష్మీ కృష్ణ శేషులు గడ్డం హేమలత యాదగిరి ఎర్రోళ్ల సంపూర్ణ శ్రీను ప్రవీణ్ భాగేష్ చింతల బాలమ్మ యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగసాని మహేశ్వర్ రెడ్డి నర్సింలు గ్రామ ప్రజలు మంగలి సిద్దు గడ్డం రాములు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సార్ అవగాహన కార్యక్రమం

**- బిఎల్‌ఓలకు శిక్షణ**



**నిజాంపేట్, జూన్ 20 (జనంసాక్షి):** నిజాంపేట్ కేంద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సార్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బిఎల్‌ఓల శిక్షణ నిర్వహించారు. మండల తహసిల్దార్ నాగజ్యోతి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పకడ్బందీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రసాద్, ఆర్ ఐ జాన్సన్, శ్రీకాంత్, పాండు ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణి



**కోహెడ, జూన్ 20 (జనంసాక్షి):** మండలంలోని తీగలకుంటపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్థానిక సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి, పాఠశాల ఏఏపిసి చైర్ పర్సన్ కె.శారద ,స్థానిక అంగన్వాడి టీచర్ సమ్మవ్వ గ్రామ ప్రజలసమక్షంలో ప్రాథమిక పాఠశాల తీగలకుంటపల్లి విద్యార్థులకు ప్రభుత్వం నుండి సరఫరా చేయబడిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఒకటో తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు త్రివేణి, అంగన్వాడీ టీచర్ సమ్మవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు



**కొల్చారం, జూన్ 20 (జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత(ఉర్దూ మీడియం) పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించి, వారి విద్యాభ్యాసం, పాఠశాల కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలోని తరగతి గదులు, మౌలిక వసతులు, విద్యా బోధన విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉమారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తూప్రాన్ గీతా స్కూల్‌లో ఘనంగా యోగా వేడుకలు




**తూప్రాన్, జూన్ 20 (జనంసాక్షి):** తూప్రాన్ గీతా స్కూల్లో యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. శారీరక, ఆధ్యాత్మిక, అభ్యాసాల సమూహమే యోగా. అలాంటి యోగా విశిష్టతను తెలియజేస్తూ మూడు వందల మంది విద్యార్థులు "వృక్షాసనం ఆకారంలో కూర్చుని పాఠశాల మైదానంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజనేయులు, ప్రిన్సిపాల్ అరుణ యోగా విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అందే అశోక్‌కు ఘన సన్మానం



**చేర్యాల జూన్ 20 (జనంసాక్షి) :** ఇటీవల సిద్దిపేట జిల్లా కేంద్రం లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ అందే అశోక్‌ను చేర్యాల మండల సిపిఐ నాయకులు, కార్మికులు కలిసి కార్యాలయంలో శనివారం శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై గత 20 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన,కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అన్నారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారు భవిష్యత్తులో కార్మికుల పక్షాన పోరాడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గూడెపు సుదర్శన్, మనేపల్లి కిష్టయ్య, గూడెపు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ

**చిన్న శంకరంపేట్, జూన్ 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని 3 అంగన్వాడి కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య తనిఖీ చేశారు, చిన్నారులకు కల్పిస్తున్న పౌష్టిక ఆహార మరియు సదుపాయల గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిడివో దామోదర్, అంగన్వాడీ టీచర్ నాగరాణి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా...

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ అధ్యక్షతన యువ సమ్మేళనం నిర్వహించారు**




**మెదక్ జూన్ 20 (జనంసాక్షి):** మెదక్ జనతా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ అధ్యక్షతన, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యువ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వళ్లాస్ మల్లేష్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ రెడ్డి హాజరయ్యారు. గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగు తోందని, ముఖ్యంగా యువత సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీ వై ), స్కిల్ ఇండియా మిషన్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ( డి డి యు - జీకే వై , మై భారత్, పీఎం ఇంటర్న్‌షిప్ పథకం, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ ఎన్ఏపిఎస్ పీఎం-సేతు, పీఎం-దక్ష్, నేషనల్ కెరీర్ సర్వీస్ ఎన్ సిఎస్ వంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.

అలాగే స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలో ఆవిష్కరణలకు, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, వారి శక్తి సామర్థ్యాలను దేశాభివృద్ధి దిశగా వినియోగించుకోవడమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , ఎం ఎల్ ఎన్ రెడ్డి కో కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,బీజేవైఎం నాయకులు అరవింద్ గౌడ్ అసంబ్లీ కన్వీనర్ కంచం సాయి, పోతారాజు అనిల్ ,జిల్లా యువమోర్చ పదాధికారులు మండల అధ్యక్షులు కార్యక్రమ మండల ఇన్చార్జిలు యువ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమనికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది.

## రూ.500 కోట్లతో కింది బజార్ చెరువు సుందరీకరణకు వేగం

**- పనులను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి**

**- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన**





**సంగారెడ్డి, జూన్ 20 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ చెరువును రూ.500 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శనివారం హెచ్ఎండీఏ, ఫైనాన్స్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు చెరువు అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, చేపట్టాల్సిన పనులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. కిలోమీటరున్నర పొడవున ఉన్న చెరువు కట్టను ఆధునికంగా తీర్చిదిద్దడంతో పాటు నెక్లెస్ రోడ్, పార్కులు, పచ్చదనం, వాకింగ్ ట్రాక్ తదితర సౌకర్యాల ఏర్పాటుపై దృష్టి సారించారు. సంగారెడ్డి ప్రజలతో పాటు హైదరాబాద్ నుంచి వచ్చే సందర్శకులకు ఆకర్షణీయంగా ఉండేలా చెరువును అభివృద్ధి చేయాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.

**త్వరలో శంకుస్థాపన...**

కింది బజార్ చెరువు సుందరీకరణ పనులకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగేలా అవసరమైన ప్రతిపాదనలు, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. రెండేళ్లలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**స్థల పరిశీలన...**

సమీక్ష సమావేశం అనంతరం జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి కింది బజార్ చెరువు కట్టను సందర్శించారు. అలుగు వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రాంతాలను గుర్తించారు. చేపట్టాల్సిన పనులపై అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి తగిన సూచనలు చేశారు.

## ఆలయ దర్శనంతో మానసిక ప్రశాంతత

**- బీరంగూడలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**





**అమీన్పూర్, జూన్ 20 (జనంసాక్షి):** ఆలయ దర్శనంతో మానసిక ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని మంత్రి తన సతీమణి, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో కలిసి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ అభివృద్ధి ప్రణాళికను మంత్రికి తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం సంబంధిత శాఖతో చర్చిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రితోపాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సుధాకర్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ట్రంప్ పేరు తొలగించాలి : సీఐటీయూ డిమాండ్

**- మెదక్‌లో నల్లజెండాలతో నిరసన, అమెరికా విధానాలను ఖండించిన కార్మిక సంఘం నేతలు**




**మెదక్, మున్సిపాలిటీ జూన్ 20, (జనంసాక్షి):** హైదరాబాద్ ఫైనాన్షియల్ జిల్లా పరిధిలోని నానక్‌రామ్‌గూడ ప్రాంతంలోని రహదారికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించాలని సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం మెదక్‌లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏ. మల్లేశం, అమెరికా భారతదేశంపై అనేక ఆంక్షలు విధిస్తూ సామ్రాజ్యవాద ధోరణిని ప్రదర్శిస్తోందని విమర్శించారు. అమెరికాలో చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించి, వారిని బేడీలు వేసి స్వదేశానికి పంపడం ద్వారా భారతదేశాన్ని అవమానించిందని ఆరోపించారు.అలాగే ఇరాన్‌పై ఇజ్రాయిల్‌తో కలిసి యుద్ధ చర్యలు కొనసాగించడం వల్ల అంతర్జాతీయంగా ముడి చమురు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, యూరియా ధరలు పెరిగి భారత ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. రష్యాతో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సత్సంబంధాలు ఉన్నప్పటికీ, భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుంటూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అమెరికా చర్యలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఖండించకపోవడం విచారకరమని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ బాటలోనే నడుస్తూ హైదరాబాద్‌లోని ఒక రహదారికి ట్రంప్ పేరు పెట్టడం ద్వారా తన వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. వెంటనే ట్రంప్ పేరును తొలగించి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జె.సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

- గతంలో కంటే భిన్నంగా ఈ సీజన్లో సుమారు 1,00000 మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు
- 4,18,244.360 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటి వరకు కొనుగోలు
- 892.62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు
- ఈ సంవత్సరం రబీ సీజన్లో సంవత్సరంలో 86,130 మంది రైతులకు ప్రయోజనం
- 528 కేంద్రాల్లో కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది
- ముగింపు దశలో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 20 (జనంసాక్షి):** రబీ సీజన్‌కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్ లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో ఈ రోజు వరకు 01 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి అతివేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 533 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు, గతంలో కంటే కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ, తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు ముగింపు దశలో ఉన్నాయని జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ గత రబీ 2024-25సీజన్లో 3,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు వేగంగా చెల్లింపులు జరిగాయని తెలిపారు. 2026 -2027 సంవత్సరం రబీ సీజన్లో 20-6-2026 వ తేదీ నాటికి జిల్లాలో 4,18,244.360 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 892.62 కోట్ల రూపాయలు 86,130 రైతులకు మంది రైతులకు లబ్ది చేకూరింది అన్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ రబీ సీజన్లో (01) లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు ముగింపు దశలో ఉన్నాయని రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.

# ఓటరు జాబితాను పారదర్శకంగా నిర్వహించాలి

- చేర్యాల తహసీల్దార్ దిలీప్ నాయక్



**చేర్యాల జూన్ 20 (జనంసాక్షి) :** తప్పులు లేని ఓటర్ జాబితాను పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యమని చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్)పై మండలంలోని ముస్త్యాల రైతు వేదికలో శనివారం వివిధ పార్టీల నాయకులు, బీఎల్వోలు, బీఎల్ఏలకు తహశీల్దార్ దిలీప్ నాయక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25వ తేదీ నుంచి బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. ఓటర్లు వాటిని పూర్తిగా నింపి బీఎల్ఓలకు నేరుగా లేదా బూత్ లెవల్ ఏజెంట్లకు సమర్పించవచ్చని పేర్కొన్నారు. పారదర్శకంగా, తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చుతామని తెలిపారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు, ద్వంద్వ ఓటు నమోదులు కలిగిన వారి పేర్లను తొలగిస్తామని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు, నివాసం మారిన వారి ఓటును కొత్త ప్రాంతానికి బదిలీ చేసే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని వివరించారు. ప్రతి వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండాలని, ఉద్దేశపూర్వకంగా రెండు చోట్ల ఓటు నమోదు చేసుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అటువంటి సందర్భాల్లో క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. చేర్యాల ఆర్ఐలు రాజ్‌కుమార్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- 54 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అర్హులందరికీ పెన్షన్లు అందేలా చూస్తాం
- ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి,జూన్ 20,(జనంసాక్షి):** మండలంలోని దేవక్కపల్లి,పేర్కబండ గ్రామాల్లో శుక్రవారం రూ.54 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు,అలాగే పోతారం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అనీ అన్నారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు,తాగునీటి సదుపాయాలు తదితర అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేసి గ్రామాల రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నాము అనీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.57 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని,ప్రభుత్వం వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పెన్షన్లు మంజూరు చేస్తుందని అన్నారు. అనంతరం గాగిల్లాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన సీపీఐ నాయకుడు అన్నాడి మల్లారెడ్డి, బెజ్జంకిలో గుండెపోటుతో మృతిచెందిన బొమ్మిడి రాజు,బెజ్జంకి క్రాసింగ్‌లో అకాల మరణం చెందిన కూన బాలయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,పోతారం సర్పంచ్ రాజు,దేవక్కపల్లి సర్పంచ్ నేరెళ్ల వెంకటలక్ష్మి-రాజయ్య, పేర్కబండ సర్పంచ్ కర్రావుల స్వప్న-మల్లేశం, బైర సంతోష్,ఎర్రల రాజు,ఒంటెల సంపత్ రెడ్డి,పర్స సంతోష్,రావుల నర్సయ్య,ఇస్కిల్ల ఐలయ్య పాల్గొన్నారు.

# తడి-పొడి హానికర చెత్తపై అవగాహన



**నర్సాపూర్, జూన్ 20 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని తడి, పొడి, హానికర ప్రమాదకర చెత్త వేరు చేయు విధానంపై, ఘన పదార్థ వ్యర్థాల నిర్వహణ చట్టం 2026 ప్రకారం కమిషనర్ చెరుకు సాయి కుమార్ ఆధ్వర్యంలో 13వ వార్డు ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ బుచ్చేష్ యాదవ్ , కమిషనర్ సాయికుమార్ మాట్లాడుతూ ప్రజలు విధిగా తడి పొడి హానికర మరియు ప్రమాదకర చెత్తను నాలుగు రూపాలలో వేరుచేసి పురపాలక సంఘం స్వచ్ఛ ఆటో కి ఇవ్వడం వలన వాటిని తిరిగి రీసైక్లింగ్ చేసి ఉపయోగకర వస్తువులుగా, ఎరువులుగా మార్చవచ్చని తెలియజేయడమైనది. పట్టణంలో చెత్తను వేరు చేసి, విడిగా డబ్బాల ద్వారా చెత్త సేకరించే స్వచ్ఛ ఆటోకు ఇచ్చి సహకరించవలసిందిగా కోరడం జరిగింది.అనంతరము ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా, మెదక్ రోడ్డు రెడ్ ఫోర్ట్ నుండి గురుకుల పాఠశాల వరకు రోడ్డు ప్రక్కన గల ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారాలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీ వైట్ల మధుసూదన్ , మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీనీ ఢీకొని టిప్పర్ డ్రైవర్ మృతి



**కొండాపూర్, జూన్ 20 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ సాకేత (27) ప్రస్తుతం పటాన్చేరు మండలం లక్డారామ్ గ్రామంలో నివాసముంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మహతాబ్‌ఖాన్‌గూడ నుంచి సంగారెడ్డి వైపు టిప్పర్ వాహనం (నంబర్: TG 07V 2467) నడుపుకుంటూ వస్తుండగా, తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో మల్కాపూర్ గ్రామ శివారులోని ఓ గోదాం సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ (నంబర్: AP 16TB 9918)ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రకాష్ సాకేతకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువు దాదులాల్ సాకేత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సోమేశ్వరి వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

# చట్టాలను.. గౌరవించాలి

- మెదక్ గ్రామీణ సీఐ కృష్ణమూర్తి



**పాపన్నపేట, జూన్ 20 (జనంసాక్షి) :** బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని మెదక్ గ్రామీణ సీఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గాంధారిపల్లి గ్రామంలో మేలు కొలుపు పోలీసు కళా బృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో సామాజిక బాధ్యత, చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు,మాదక ద్రవ్యాల వినియోగం,సామాజిక సమస్యల గూర్చి ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం కల్పించారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,పోలీస్ సిబ్బంది, కళాబృందాల సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూసుఫ్ పేటలో.. నీటమునిగి



**పాపన్నపేట, జూన్ 20 (జనంసాక్షి):** నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. గ్రామానికి చెందిన నర్ర రాములు (48) వ్యవసాయంతో పాటు చేపలు పడుతూ జీవితం కొనసాగిస్తున్నాడు. ఈనెల 18న గురువారం చేపలు పట్టేందుకు వెళ్తున్నానని చెప్పి వలలు తీసుకొని ఇంటి నుంచి గ్రామంలో ఉన్న చెరువు వద్దకు వెళ్లాడు. చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఇంటికి రాక పోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు. శుక్రవారం చెరువు కట్ట మీద అతడి బట్టలు, పాదరక్షలు, చరవాణి కనిపించడంతో గజ ఈతగాళ్ళతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ప్రజల సమస్యలను స్వయంగా విని అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు

**- మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో**



**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 20, (జనంసాక్షి):** మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ప్రజలు నలుమూల నుంచి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను స్వయంగా తీరుస్తాను అన్నాడు. ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య సమస్యలపై వచ్చిన వినతులపై అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఎ

**ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ...**

"నేను కుర్చీలో కూర్చోవడానికి రాలేను, ప్రజల మధ్య ఉండి వారి కష్టాలు తీర్చడానికి. ప్రతి ఒక్కరికీ నా ఆఫీస్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఫోన్ కాల్ చేస్తే అధికారులు కదలని ఫైల్ కూడా కదులుతుంది. ప్రజా పాలన అంటే ఇదే" అని స్పష్టం చేశారు. కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే చొరవను కొనియాడారు. "మాకు ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడుతుంటేనే సగం సమస్య తీరినట్టు ఉంటుంది" అని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్థికసాయం.. అందజేత



**పాపన్నపేట, జూన్ 20 (జనంసాక్షి):** అర్కెల గ్రామానికి చెందిన పెద్ది బాలమణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించింది. భారాస మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పార్టీ శ్రేణుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. అర్కెల గ్రామ పార్టీ నాయకులు,గ్రామస్తులు రూ. 5 వేలు బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. మొత్తం రూ.10 వేల ఆర్థికసాయం ఆ కుటుంబానికి అందింది. ఈసందర్భంగా బసవరాజ్,హరికాంత్,కృష్ణ,రాములు,రామలింగం,రవి, అంజి, యాదయ్య,మల్లేశం తదితరులు ఉన్నారు..

## మున్సిపల్ కమిషనర్ ప్రోటోకాల్ పాటించలేదంటూ రోడ్డెక్కిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జిన్నారం, జూన్ 21(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డెక్కిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మాధవికీ తన వార్డులో వేయించినటువంటి బోరుబావి ప్రారంభానికి సమాచారం లేకుండా ప్రారంభించినందుకు గడ్డపోతారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపైన బయట నుంచి కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కమిషనర్ గారికి ఫోటో కాల్ తెలియదా లేక బిఆర్ఎస్ పార్టీ కీ తొత్తుగా రాజకీయం చేస్తుందా కౌన్సిలర్ లేకుండా ఎలా ప్రారంభిస్తారు ప్రజలచేత ఎన్నుకోబడి పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను గౌరవించని అధికారులు ప్రజలకు ఏం సేవ చేస్తారు ఓ మహిళా కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ మహిళ కౌన్సిలర్ అవమానించడం సిగ్గుచేటు ఇలాంటి చర్యలకు పాల్పడితే సస్పెండ్ కావడం తప్పదు కౌన్సిలర్ ని అవమానించినందుకు బె షరతుగా క్షమాపణ చెప్పాలి లేదా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం.

## తూప్రాన్ అక్షర ఇంటర్నేషనల్ స్కూల్లో యోగా వేడుకలు



**తూప్రాన్, జూన్ 20(జనంసాక్షి):** తూప్రాన్ అక్షర స్కూల్లో యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల మైదానంలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. పలు ఆసనాలు వేసి యోగా విశిష్టతను తెలియజేసారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయశ్రీ విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విమర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జూన్ 20 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వివరస్థాయిలో విమర్శించారు శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల సమస్యలు, భూముల అంశం, వ్యవసాయ రంగ పరిస్థితులు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలపై విస్తృతంగా. విమర్శించారు

రైతుల నడ్డి విరిచే రకంగా, అధ్యాయాన్ని నింపే విధంగా వారి రైతులకు ద్రోహం చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు. అన్నపూర్ణగా ఎదిగిన రాష్ట్రంలో అన్నదాతలను అనాథలుగా మార్చే దుర్మార్గానికి కాంగ్రెస్ పార్టీ దిగజారిందని విమర్శించారు.కేంద్రం చెప్పిన కోట వరకు మాత్రమే పంటలు కొంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా ఒక్క గింజ కూడా కొనబోమని చెప్పడం రైతులకు మరణశాసనం లాంటిదన్నారు. వ్యవసాయాన్ని ఇప్పటికే సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకును ఛిన్నాభిన్నం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్ పాల్గొన్నారు.

## పేదోడికి సొంతిల్లు కల పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్

- **పేదల పాలిట కాంగ్రెస్ అప్పన్న హస్తం**
- **ప్రజాపాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత భరోసా**
- **ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం ప్రభుత్వ లక్ష్యం**
- **పేదల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పవరం**



**మనోహరాబాద్, జూన్21 (జనంసాక్షి):** మనోహరాబాద్ మండల పరిధిలోని పోతారం ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించిన సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ గ్రామంలో పేదలు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పేదల పాలిట కాంగ్రెస్ అప్పన్న హస్తమని హర్షం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాలకవర్గ సభ్యులు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారంతో రోడ్డు మరమ్మతులు : సర్పంచ్ వెన్నెల శేఖర్



**తెలకపల్లి జూన్ 20,(జనంసాక్షి):** మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో చెరువు కట్టపై రోడ్డు మరమ్మతుకు గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి సర్పంచి వెన్నెల శేఖర్ ఆధ్వర్యంలో మొరం తరలిస్తున్నారు. సర్పంచి 100 ట్రాక్టర్ ట్రిప్పులు మొరం తరలించేందుకు ముందుకు రాగా గ్రామస్తులు కరుణాకర్ రెడ్డి 20 ట్రిప్పులు, వెంకటస్వామి 10 ట్రిప్పులు, కృష్ణ 10 ట్రిప్పులు, మద్దెల రేణయ్య 10 టిప్పులు, శివుడు 10 ట్రిప్పులు, మల్లేష్ 10 ట్రిప్పులు, మేడం రేణయ్య 10 ట్రిప్పులు, మాసయ్య 10 ట్రిప్పులు, కురుమయ్య 10 ట్రిప్పులు, రాసూరు భాస్కర్ 10 ట్రిప్పులు, మద్దిలేటి 10 ట్రిప్పులు, విష్ణువర్ధన్ రెడ్డి 10 ట్రిప్పులు తాడజు భాస్కర్ 10 ట్రిప్పులు, సైదులు 10 ట్రిప్పులు, రాజు 10 ట్రిప్పులు, చంద్రయ్య 10 ట్రిప్పులు, రాములు 10 ట్రిప్పులు, చొప్పున మొత్తం 500 ట్రాక్టర్ల ట్రిప్పులు మొరం తరలించేందుకు ముందుకు వచ్చారు. చెరువుకట్టపై రోడ్డును విస్తరించి సుందరీకరణ చేపట్టనున్నట్లు సర్పంచ్ వెన్నెల శేఖర్ తెలిపారు, ఈ సందర్భంగా దాతలకు సర్పంచ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 5వేల 3వందల కేసుల పరిష్కారం

**- జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు**




**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 20(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కోర్ట్ ప్రాంగణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్ నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది.శనివారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ ఆధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా ప్రాంగణంలో 5 బెంచులను ఏర్పాటు చేసి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ నారాయణపేట బోయ శ్రీనివాసులు,లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్, జూనియర్ సివిల్ జడ్జి మక్తల్ సుస్మిత, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్ హాజరయ్యారు. నారాయణపేట, మక్తల్ కోర్టి కోర్టు ఆవరణలలో జరిగిన రెండవ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని కోర్టుల పరిధిలో 5300 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోర్టి, నారాయణపేట, మక్తల పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు అన్నారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 44,57,474ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని ప్రధాన న్యాయమూర్తి తగిన అవార్డులు కక్షిదారులకు అందచేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ గౌడ్, ఉపాధ్య క్షుడు నందు నామాజీ, సీతారామారావు, పి.సతీష్ కుమార్, కే.నవీన్ గౌడ్ ఇతర న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లాపూర్ స్కావెంజర్ ఎంపికలో గందరగోళం

- ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని హెచ్‌ఎం
- చైర్మన్, హెచ్‌ఎం పరస్పర సమన్వయంతో నిర్ణయం తీసుకోవాలి
- ఎంపిసి చైర్మన్ యాదమ్మ





**సంగారెడ్డి, జూన్ 20(జనంసాక్షి):** మునిపల్లి మండలంలోని అల్లపూర్ ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ ఎంపికలో గందరగోళం నెలకొంది. స్కావెంజర్ ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యాదమ్మ కోరారు. అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో గతంలో పనిచేసిన వ్యక్తి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి విధులకు హాజరు కాకపోవడంతో కొత్త వ్యక్తి సేవలను వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, విద్యాసంవత్సరం ప్రారంభమై వారం రోజులు గడుస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాల పారిశుధ్యం దృష్టిలో ఉంచుకుని గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని నియమించుకోవలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తాను సూచించడం జరిగిందన్నారు.

ఈ విషయంలో తనకు సరైన సమాచారం, సరైన ప్రాధాన్యత ఇవ్వకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీ.వో.ఎంఎస్.నెం. 21, తేదీ 30-07-2024 ప్రకారం పాఠశాలకు వచ్చే స్కూల్ ఫెసిలిటీ మెయింటెనెన్స్ గ్రాంట్‌ను పాఠశాల పారిశుద్ధ్య నిర్వహణ కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, స్కావెంజర్ సేవల ఎంపిక ప్రక్రియలో అనవసర జోక్యాలు, బాహ్య ప్రభావాలకు తావు ఉండకూడదని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ సేవలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన ఉండాలని, వ్యక్తుల పేర్లతో తీర్మానాలు లేదా నియామకం కోసం ప్రత్యేక కమిటీల ఏర్పాటు అవసరం లేదని ఆమె తెలిపారు. పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చైర్మన్, ప్రధానోపాధ్యాయులు పరస్పర సమన్వయంతో నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, ఆ విధానం పాటించకుండా స్కావెంజర్ ఎంపిక ప్రక్రియలో సంబంధం లేని వ్యక్తులను భాగస్వామ్యం చేస్తూ కమిటీలు, తీర్మానాల దిశగా ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలో కూడా పాఠశాలకి నిధులతో పాఠశాలలో జరిగిన వివిధ పనులలో కూడా తనకి సరైన సమాచారం అందించకుండా ఇలాగే ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా, ఇప్పుడు స్కేవెంజర్ నియామకం విషయంలో గ్రామస్థులమైన తాము సూచించిన వ్యక్తులని కాకుండా తనకి నచ్చిన వ్యక్తిని తన స్వంత ఖర్చులతోనే నియమించుకుంటానని వాట్సాప్ లో బహిరంగంగా మెసేజ్ లు పెట్టడం సరికాదన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎవరికీ ఏకాభిప్రాయం లేదంటూ తమపై ఆరోపణలు చేస్తూ అల్లాపూర్ గ్రామస్థులని, ప్రజా ప్రతినిధులను దోషులుగా చిత్రీకరిస్తూ అవమానపరిచే విధంగా సామాజిక మాధ్యమంలో మెసేజ్ లు పెడుతూ తమ పరువు తీయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి,పాఠశాలకు సంబంధించిన అంతర్గత విషయాలను ప్రధానోపాధ్యాయుడు ఇలా సామాజిక మాధ్యమాల వేదికగా బహిరంగంగా చర్చించడం వల్ల గ్రామంలో అనవసర వివాదాలు తలెత్తే అవకాశం ఉందని, పాఠశాల పరిపాలనకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం, సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పరిష్కరించడం సముచితమని ఆమె అభిప్రాయపడ్డారు.

ఈ అంశంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని వాస్తవాలను పరిశీలించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా స్కావెంజర్ సేవల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని, పాఠశాల పారిశుద్ధ్య నిర్వహణలో రాజకీయ లేదా ఇతర బాహ్య జోక్యాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎపిపిసి చైర్మన్ యాదమ్మ కోరారు.

# ప్రైవేట్ ఫీజుల భారం వద్దు... ప్రభుత్వ బడులే ముద్దు

- సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి



**బెజ్జంకి,జూన్ 20,(జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులకు వివరిస్తూ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ముక్కిస కవితరత్నాకర్ రెడ్డి,మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షాబుద్దీన్, అంగన్‌వాడీ టీచర్ వెంకట లక్ష్మి, పాలకవర్గ సభ్యుడు లింగాల అర్జున్ గ్రామంలో ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూని ఫారాలు, బూట్లు,సాక్సులు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం,ఇంగ్లీష్ మీడియం బోధన వంటి అనేక సౌకర్యాలను ప్రభు త్వం అందిస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల భారం మోసే బదులు ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు ఉత్తమ విద్యను అందించవచ్చని వివరించారు. అలాగే రానున్న సోమవారం మండల ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను అక్షరాభ్యాసం చేయించి పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లలతో తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రాజీయే రాజమార్గం..

- లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు
- న్యాయమూర్తి ఎం.హేమలత




**నర్సాపూర్ జూన్ 20 (జనంసాక్షి):** మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో, జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు, జాతీయ లోక్ అదాలత్ శనివారం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం. హేమలత మాట్లాడుతూ, రాజీయే రాజమార్గమని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పని, అన్నారు. అదేవిధంగా రాజీ చేయదగిన కేసుల్లో ఇరువర్గాలు పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకొని స్నేహ పూరిత భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆమె సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వెలువడే తీర్పు అంతిమ తీర్పుగా పరిగణించబడుతుందని తెలియ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ పి.బాల్ రెడ్డి, నర్సాపూర్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.రాఘవేందర్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ శాస్త్రుల,మధుశ్రీ,శర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాదులు కాట్రోత్.రాజు నాయక్, పి.సుధాకర్, సి. హెచ్.స్వరూప రాణి, కే.నాగరాజు, జాట్రోత్ రవినాయక్, ఏ.సాయిరాం, ఆజం అలీ బేగ్, కోర్టు సూపరిండెంట్ ఎం.ఎల్. సూర్య ప్రకాష్, లీగల్ సర్వీస్ టైపిస్ట్ కం అసిస్టెంట్ తలారి ఆంజనేయులు, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ కోర్టుసిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 816 కేసులు పరిష్కారం

- కోర్టు న్యాయమూర్తి బానోతు శ్రీరామ్




**చేర్యాల, జూన్ 20 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 816 కేసులు పరిష్కారం అయినట్లు కోర్టు న్యాయమూర్తి బానోతు శ్రీరామ్ తెలిపారు. పరిష్కారం అయిన వాటిలో ఒకటి సివిల్ కేసు, 15 ఎక్సైజ్ కేసులు, 23 పోలీస్ కేసులు, 23 బ్యాంకు కేసులలో వాది ప్రతివాదులు రాజీ కుదుర్చుకున్నారని తెలిపారు. 49 పోలీస్ కేసులలో 705 పెట్టి కేసులలో నేరస్తులకు జరిమానా విధించి కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... చిన్న చిన్న విషయాలకు తగదాలు పడి అనవసరంగా పంతాలకు పోకుండా ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.

# డీఏపీ పంపిణీ వివాదంపై సీఈఓకు షాకాజ్



**పుల్కల్, జూన్ 20 (జనంసాక్షి):** డీఏపీ పంపిణీలో వివాదం చోటు చేసుకున్న అంశంపై పుల్కల్ పిఏసిఎస్ సీఈఓ నాగయ్యకు వ్యవసాయ శాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో షోకాజ్ నోటీస్ పై సీఈఓ నాగయ్య వివరణ ఇవ్వాలని జోగిపేట ఏడిఏ రమాదేవి అన్నారు.రైతులకు డిఏపి పంపిణీ చేసే విషయంలో అవకతవకలు జరిగాయని తేలితే పి ఎస్ ఎస్ కేంద్రాన్ని బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. రైతులకు ఎకరానికి ఒకటి లేదా రెండు డి ఏ పి బస్తాలు అందించాలని సీఈఓ నాగయ్యకు ముందే సూచనలు అందజేశామన్నారు.ఆ సూచనలు పాటించకుండా సీఈఓ నాగయ్య తనకు అనుకూలంగా ఉన్న వారికే డి ఏ పి బస్తాలు అందజేశారని రైతులు ఆరోపించిన నేపథ్యంలో విచారణ చేపట్టామని ఏడిఏ రమాదేవి తెలిపారు.సీఈఓ నాగయ్య పై ఎలాంటి చర్యలు ఉంటాయని విలేకరులు ప్రశ్నించగా అది జిల్లా డిసిఓ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఎడిఏ తెలియజేశారు. కార్యక్రమంలో ఏడిఏ వెంట పుల్కల్ ఏవో చైతన్య ఉన్నారు.

# నేడు న్యాల్‌కల్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**న్యాల్‌కల్, జూన్ 20, (జనంసాక్షి) :** విద్యుత్ సరఫరాకు అంతరాయం, ప్రమాదం జరక్కుండా ముందస్తు చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి అర్జున్ రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, డప్పూర్, చాల్కి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ఈనెల 21 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు త్రీ ఫేస్, సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ఆయా ఉప కేంద్రాలకు సరఫరా అయ్యే ప్రధాన విద్యుత్ తీగలను మరమ్మత్తులు చేపట్టడం, ప్రకరంగా మారిన చెట్ల కొమ్మలు, ముళ్ళ పొదలను తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం, ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

- విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ




**చేర్యాల, జూన్ 20(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్‌ఎం మేడిచెల్మి అయోధ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి అన్నారు. శనివారం స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత చక్కటి విద్య బోధన లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం, విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీపీసీ పీఆర్‌టి అందే అశోక్, ఉప సర్పంచ్ కదారి పల్లవి భాస్కర్, జూపల్లి కార్తీక్ రెడ్డి, ఉపాధ్యాయులు దాసరి సమ్మయ్య, నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, సీహెచ్ దేవయ్య, బండి సరోజినీ దేవి,ఉదుత రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిబయట విద్యార్థిని పాఠశాలలో చేర్పించిన ఎంఈఓ



**సదాశివపేట, జూన్ 20 (జనంసాక్షి):** బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న విద్యార్థిని క్రాంతి కృష్ణను శనివారం ప్రభుత్వ రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించినట్లు సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ తెలిపారు. ప్రముఖ సామాజిక సేవా సమితి నిర్వాహకులు చీల మల్లన్న ఎంఈఓ కు సమాచారం అందించడంతో మాజీ ఎంఈఓ అంజయ్యతో కలిసి విద్యార్థిని పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మండలంలోని బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలల్లో చేరాలని సూచించారు. బడి బయట ఉన్న విద్యార్థుల వివరాలను తమ కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక సేవా సమితి నిర్వాహకులు చీల మల్లన్న, ప్రధానోపాధ్యాయులు నిజామొద్దీన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య..



**నిజాంపేట, జూన్ 20 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని హెచ్‌ఎం. సాగరిక అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం అక్షరఅభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మా గౌడ్, ఉపసర్పంచ్ దేవరాజు, కార్యదర్శి మమత పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



**వడ్డేపల్లి, జూన్ 20 (జనంసాక్షి):** వడ్డేపల్లి మండల పరిధిలోని జిల్లేడు దీన్నే గ్రామంలో బీహార్ కు చెందిన యువకుడు సంజీవ్ (28)ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు గ్రామానికి చెందిన పాడి రైతు దస్తగిరి దగ్గర ఆయన పనిచేస్తున్నాడు ఈ క్రమంలో తన భార్యతో కలిసి అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో గత కొద్ది రోజుల కిందట తన భార్య వేరే వ్యక్తిని పెళ్లి చేసుకుని వెళ్లిపోయిందని మనస్థాపానికి గురి అయ్యాడు శనివారం రోజు తీవ్ర మనస్థాపానికి గురైన యువకుడు తను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు విషయం తెలుసుకున్న శాంతినగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని డెడ్ బాడీని పోస్టుమార్టంకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## విద్యార్థుల సమస్యలపై ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్‌వి నాయకులు




**అమరచింత, (జనంసాక్షి):** మండలంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర కమిటీ మేరకు అన్ని ప్రవేట్ పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ. అమరచింత మండల కేంద్రంలోని ప్రవేట్ పాఠశాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి వాటిని వెంటనే నియంత్రించాలి అని కోరుతూ శనివారం రోజు పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రవేట్ స్కూల్లో చదివించాలి అనే ఆశ ఉంటుంది,కానీ ప్రవేట్ స్కూల్ యజమానాలు ఫీజు లను విచ్చలవిడిగా పెంచి, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తునారు. కావున వీటిని నియంత్రించాల్సిన బాధ్యత మండల విద్యాధికారి అధికారులపై ఉంటుంది కావున తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మౌలిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు వాటిని కూడా వెంటనే పరిశీలించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి కోరుతున్నాము.

లేని పక్షంలో మా పోరాటాన్ని ఉధృతం చేస్తాం.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బి ఆర్ ఎస్ వి కోర్డినేటర్ తోకలి రమేష్ , మక్తల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు రియాజ్ అలీ , బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శివ కుమార్ యాదవ్ , మండల బి ఆర్ ఎస్ వి నాయకులు సోను ,అక్బర్ తదితరులు పాల్గొన్నారు..

# గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్20(జనంసాక్షి):** గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకునేందుకు నిత్య సాధన చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. సివిల్స్ ,గ్రూప్ -1 పరీక్షలంటే భయ పడాల్సిన అవసరం లేదని, 9 వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు ఉన్న సైన్స్, మ్యాస్, సోషల్ పుస్తకాలలోని ప్రశ్నలే ఆయా పోటీ పరీక్షల్లో వస్తాయని, అందుకే ఇప్పుడే తరగతి గదుల్లో టీచర్లు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని, అర్థం కానీ సబ్జెక్టుల ను మళ్ళీ మళ్ళీ అడిగి నేర్చుకోవాలని ఆమె చెప్పారు. జిల్లా కలెక్టర్ శనివారం మరికల్ మండలం పస్పుల గ్రామానికి వెళ్లే మార్గంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని లైబ్రెరీ గదిని, స్టోర్ రూమ్ ను చూశారు. స్టోర్ రూమ్ లో కూరగాయలు, పండ్లను, ఇతర నిత్యావసర సరుకులను పరిశీలించారు. కూరగాయలు తాజాగా లేవని, సంబంధిత కాంట్రాక్టర్ కు చెప్పి తాజా కూరగాయలను సరఫరా చేసేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి, ఆ పాఠశాల ఎస్. వో రాజ్యలక్ష్మి కి సూచించారు. పక్కనే ఉన్న వంట గదిలోకి వెళ్ళిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం కోసం వండిన అన్నం, సాంబారు, పప్పు, గుడ్లను పరిశీలించారు. మెనూ జాబితాను చూసి శనివారం మెనూలో కర్రీ కూడా ఉంది కదా అని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించగా, వంకాయ కర్రీ చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.అనంతరం పదో తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయ్యారు. అన్ని పాఠ్య, రాత పుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ పాఠాన్ని విద్యార్థినులతో చదివించారు. భవిష్యత్ లో మీరేం కావాలని అనుకుంటున్నారని వారిని ఆమె ప్రశ్నించగా, చాలా మంది విద్యార్థినులు అగ్రికల్చర్ అధికారులం అవుతామని తెలిపారు. పదో తరగతి పరీక్షలలో 550 కి పైగా మార్కులు ఎవరెవరు తెచ్చుకుంటారో చెప్పండి అని అడిగిన కలెక్టర్ కు మొత్తం తరగతి గదిలో ఉన్న విద్యార్థినులంతా చేతులెత్తి ధీమా వ్యక్తం చేశారు. చివరగా కలెక్టర్ మాట్లాడుతూ..పదో తరగతి పరీక్షలలో పాఠశాల టాపర్ గా నిలిచిన విద్యార్థినికి తాను ప్రత్యేక బహుమతి ఇస్తానని కలెక్టర్ ప్రకటించారు. గొప్ప గొప్ప లక్ష్యాల కోసం కలలు కనాలని,వాటిని సాకారం చేసుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చదవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం : షీ టీం పోలీసులు




**నారాయణపేట, జూన్ 20(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు మహిళల రక్షణ కొరకు పోలీసు చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు.ర్యాగింగ్ ఇవిటీజింగ్ ,పోక్సో,షీ టీమ్స్ ,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు అని సూచించారు,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం, మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అని అన్నారు.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు,డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండా లన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్ల లను చదివించటానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదు వుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదనీ సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని అన్నారు.మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే,అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా షి టీమ్ ఫోన్ 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని షి టీమ్ పోలీసులు బాలరాజు,చేనప్ప, జ్యోతి, కవిత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికోసం ఎమ్మెల్యేను కలిసిన ప్రిన్సిపాల్



**మల్దకల్ జూన్ 20(జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి కళాశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గద్వాల శాసనసభ్యులు సహకారంతో రాబోయే రోజుల్లో కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం కళాశాలకు ప్రభుత్వం నుండి విడుదలైన 12 లక్షల రూపాయలతో కళాశాల పైకప్పు, పెచ్చులు ఊడిపడడం నివారించడం కోసం మొత్తం పైభాగంలో కాంక్రీట్ పరిచినట్లు కళాశాల తరగతి గదులు మరమ్మత్తులు ముఖ్యంగా గోడలు,కిటికీలు సరి చేయించినట్లు,కళాశాలలో గ్రీన్ బోర్డులు,కొంత ఫర్నిచర్ తో పాటు తరగతి గదుల్లో మొత్తానికి రంగులు వేయించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించినట్లు తెలిపారు.కళాశాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు వివరించి ఇంకా ఈ కళాశాలలో నెలకొన్న సమస్యలు ముఖ్యంగా రోడ్డు మట్టానికి కళాశాల దిగువున ఉన్నందున దీనిని సరి చేయడానికి ఎర్ర మట్టితో చదునుచేయడం,అదనపు తరగతి గదులు ,రక్షణ కోసం కారిడార్లు గ్రిల్స్ వేయించడం, కళాశాల వెనుక భాగాన ఉన్న పెద్ద కాలువను కాంక్రీట్ తో నిర్మించడం వంటి వాటిపైన ఎమ్మెల్యే కి వివరించారు. కళాశాల అభివృద్ధి కొరకు ప్రిన్సిపాల్ ప్రయత్నం చేయడాన్ని ఎమ్మెల్యేఅభినందిస్తూ తప్పకుండా వీలైనంత త్వరలోనే మట్టి వేసి కళాశాల ప్రాంగణాన్ని చదును చేయడంఇతర ఆభివృద్ధి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని ప్రిన్సిపాల్ కి హామీ ఇచ్చినట్టు ఆమె తెలిపారు.

# చిన్నారుల ఆనందకర బాల్యానికి కృషి చేయాలి

గద్వాల నడిగడ్డ, జూన్ 20(జనంసాక్షి): చిన్నారులపై జరిగే వివిధ రకాల అఘాయిత్యాలను నివారించేందుకు వారి ఆనందకరమైన బాల్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు రాజేంద్ర అన్నారు. గద్వాల మండలంలోని గోను పాడు గ్రామం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "పిల్లలపై నేరాల నివారణ" అంశంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలల హక్కులను పరిరక్షించడం సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలు పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అదే విధంగా పోక్సో చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంరక్షకులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.




పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలు, వేధింపులు, ప్రమాదకర పరిస్థితులకు భయపడకుండా పెద్దలకు తెలియజేయాలని, ప్రభుత్వం అందుబాటులో ఉంచిన సహాయ వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీస్ అత్యవసర సేవలు, 15100 హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు శ్రీనివాసులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మన్న స్వామి, విద్యా శాఖ, భరోసా, సఖి సెంటర్ కోఆర్డినేటర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 20 (జనంసాక్షి): ధన్వాడ మండల కేంద్రంలోని ఆగ్రో, హాకా రైతు సేవా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో పత్తి విత్తనాల ప్యాకెట్లను, ఇతర



రసాయనిక ఎరువులు, పురుగుల మందుల ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను చెక్ చేశారు. ఈ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయా లేదా అని డీలర్లను అడిగి తెలుసుకున్నారు. గోదాముల్లో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, ధన్వాడ తహసిల్దార్ సింధూజ, ఎంపీడీవో అబ్బల్, ఏవో నవీన్ కుమార్, ఆర్. ఐ. నిఖిల్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి..

మహమ్మదాబాద్,జూన్ 20 (జనంసాక్షి): ఉపాధి కోసం డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన,శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన చింతకింది రమేష్ (22)కుటుంబ పోషణ కోసం చెన్నెపల్లి సుధాకర్ ట్రాక్టర్ పై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శని వారం అర్ధరాత్రి సమయంలో మొక్కర్లబాద్ నుంచి మహమ్మదాబాద్ వైపు వెళ్తుండగా,ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది.ఈప్రమాదంలో రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా,మార్గమధ్యలోనే మృతి చెందినట్లు సమాచారం.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు.ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

# జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మహబూబ్ నగర్ ప్రతినిధి జూన్ 20 (జనంసాక్షి): జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మహబూబ్‌నగర్‌లో న లిగ్రాడ్యుయేషన్ డే - 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి గారులి, వైస్ ఛాన్సలర్, జేఎన్‌టీయూహెచ్ మరియు చైర్మన్, ఏఐసిటి ఈ సౌత్ సెంట్రల్ రీజినల్ కమిటీ, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మూడు దశాబ్దాల విద్యా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, అకాడమిక్ ప్రతిభతో పాటు విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విశిష్టపాత్ర పోషిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా,విద్యార్థుల ఉపాధి అవకాశాలు, ప్లేస్‌మెంట్లు మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసంపై కళాశాల చూపుతున్న దృష్టి అభినందనీయమని పేర్కొన్నారు. డిగ్రీ పొందడం అంతిమ లక్ష్యం కాదని, అది బాధ్యతాయుతమైన జీవితానికి ఆరంభం అని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో జరుగుతున్న వేగవంతమైన మార్పుల నేపథ్యంలో కృత్రిమ మేధస్సు ఆటోమేషన్ మరియు డేటా ఆధారిత వ్యవస్థలు భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయని వివరించారు."ఏఐ అనేది కొత్త విద్యుత్ శక్తి అని పేర్కొంటూ, విద్యార్థులు ఏఐ ను పోటీదారుగా కాకుండా సహకార సాధనంగా స్వీకరించాలని సూచించారు. భవిష్యత్తు ఉద్యోగ విపణిలో నిల దొక్కుకోవాలంటే సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, నైతిక విలువలు మరియు నిరంతర అధ్యయనం అవసరమని తెలిపారు. ఉన్నత విద్య మరియు అంతర్జాతీయ అవకాశాలపై మాట్లాడిన ఆయన, భారత విద్యార్థులు సంప్రదాయంగా కొన్ని దేశాలకే పరిమితం కాకుండా జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ఉన్న ఉన్నత విద్య, పరిశోధన మరియు సాంకేతిక అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు. విద్యార్థులు కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా సృజనాత్మకతను పెంచుకోవాలని సూచించారు.




భారతదేశం ప్రపంచ అభివృద్ధికి నాయకత్వం వహించే దిశగా యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కళాశాల ఛైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఈ సంవత్సరము తమ కళాశాల విద్యార్థులు 569 మంది విద్యార్థులు పలు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తమ కళాశాలలో 21 మంది డాక్టరేట్స్ కలిగి యున్నారని నాణ్యమైన విద్య అందించడంలో రాజీ పడబోమని తెలిపారు.తమ కళాశాల అమెజాన్ వెబ్ సర్వీసెస్ తో అవగాహన ఒప్పందము కుదుర్చుకుందని తెలిపారు.అంతకు ముందు కాకినాడ మాజీ వైస్ ఛాన్సలర్ డా. తులసి రామ్ దాస్ గంట మ్రోగించి గ్రాడ్యుయేషన్ డే ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ అతిథులచే విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అంద చేశారు.అలాగే టి సి ఎస్ కంపెనీలో ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 50000 రూపాయలు చెక్కులను అందచేశారు.అలాగే యన్ సి సి ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వెంకటరామారావు, ప్రిన్సిపాల్ డా కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డా చంద్రశేఖర్ పరీక్షల నిర్వహణ అధికారి కోటల సందీప్ కుమార్ మరియు వివిధ శాఖల విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

మల్దకల్, జూన్ 20(జనంసాక్షి): నడిగడ్డ భక్తులకే కాక సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల ఇలవేల్పు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి



మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం దేవాలయంలో అభిషేకాలు అర్చనలు,పంచామృతాభిషేకం నిర్వహించి భక్తులకు వాల్మీకి పూజారులు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఎంతో భక్తి భావంతో దేవాలయానికి వచ్చే భక్తులకు దేవాలయం తరపున నాణ్యమైన రుచికరమైన అన్న దాన కార్యక్రమాన్ని అన్నదాన సత్రంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆలయ వాల్మీకి పూజారులు అర్చకులు రవి,చంద్రశేఖర రావు,మధుసూదన్ రెడ్డి, సీతారాంరెడ్డి,రామచంద్రారెడ్డి,రాముడు పద్మారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

### యూరప్‌లో

# డ్యూయల్ మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన తూడి నవనీత్ రెడ్డి

వనపర్తి, జూన్ 20 (జనంసాక్షి): వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తనయుడు, తూడి నవనీత్ రెడ్డి యూరప్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ 'ఈ ఎస్ సీ పి బిజినెస్ స్కూల్' నుండి డ్యూయల్ మాస్టర్ డిగ్రీని విజయవంతంగా పూర్తి చేశారు. 1819లో స్థాపించబడి, ప్రపంచవ్యాప్తంగా




అగ్రశ్రేణి బిజినెస్ స్కూళ్లలో ఒకటిగా గుర్తింపు పొందిన (ఈ ఎస్ సీ పి)లో నవనీత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను అందుకున్నారు. ఈ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో భాగంగా ఫ్రాన్స్‌లో 'మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ)' జర్మనీలో 'మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్)' పట్టాలను ఏకకాలంలో సాధించి, విద్యా రంగంలో తన ప్రతిభను చాటుకున్నారు. ఈ నెల 19న ఫ్రాన్స్‌లో అత్యంత ఘనంగా జరిగిన స్నాతకోత్సవంలో నవనీత్‌రెడ్డి గారు పట్టా అందుకున్నారు. ఈ అపురూప ఘట్టానికి ఆయన తల్లిదండ్రులు వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి - శారద దంపతులు, సోదరుడు మనోజ్ రెడ్డి హాజరై తమ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలను అందిపుచ్చుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న నవనీత్ రెడ్డి , విజయం నేటి యువతకు, ఉన్నత విద్యను ఆకాంక్షించే విద్యార్థులకు ఆదర్శనీయం. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ,పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన నేతలు

మాగనూర్ (జనంసాక్షి): వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన నేతలు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలకు మాగనూరు మండలం నుండి 300 మంది కూలీలు, వ్యవసాయ కార్మికులు అంగన్వాడి ఆశ కార్మికులు బయలుదేరి వెళ్లారు. మాగనూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రారంభించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ ప్రసంగించారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు కల్పించాలని 200 పనిదినాలు కల్పించాలని గత సంవత్సరం పనిచేసిన పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఉపాధి హామీ క్షేత్ర సహకులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు బయలుదేరిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మంగలి అశోక్, కృష్ణ మండల నాయకులు బోల్ల దేవప్ప, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే




నర్సింలు, పుంజనూర్ బాలు, గొల్ల నరేష్, రాఘవేంద్ర,ఎస్ఎఫ్ఐ జిల్లా ఎస్ఆర్ నాయకులు నయీమ్, అమ్రేష్, భద్ర, మందిపల్లి విష్ణు, కొత్తపల్లి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వడ్డే రాజు, భూమానంద్, కురువ శంకరప్ప, కొన్నిటి నర్సప్ప, శివప్ప ,హనుమంతు, గణేష్, అనిల్ మారెప్ప పరశురాం తయప్ప నాగరాజు తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన

## గోపాలపేట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్

**- విద్యార్థుల సమస్యలపై ఆరా**





**రేవల్లి, జూన్ 20 (జనంసాక్షి):** గోపాలపేట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ స్థానిక ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సందర్శన సందర్భంగా ఆమె తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన వారి చదువు, భవిష్యత్ ఆశయాల గురించి అడిగి ప్రోత్సహించారు. పాఠశాలలో నెలకొన్న చిన్నపాటి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల బాగుండాలంటే ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### లింగారెడ్డి పల్లి

## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**వెల్దండ, జూన్ 20 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం గ్రామ సర్పంచ్ మహ్మద్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతిలో అక్షరాభ్యాసం చేయించారు. ప్రారంభంలో సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు విద్యారంభ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ ఆకాంక్షలు. చిన్నారులం ఉత్సాహంగా పాల్గొనగా తల్లిదండ్రులకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, ఉప సర్పంచ్ జోగు రాములమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జోగు రేవతమ్మ, లింగమయ్య గారు వార్డు సభ్యులు వట్టెపు అల్లాజి, మహ్మద్ జావీద్ నేతలు పుబ్బు శ్రీకాంత్ , పబ్బు కాశన్న, మల్లేపాకుల లాజర్, మల్లేపాకుల భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వనమంచు

## పల్లె పాటల మద్దిలేటికి ఎస్.టి.యు సన్మానం



**నాగర్ కర్నూల్, జూన్ 20 (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో వనమంచు పల్లె పాటల పుస్తక రచయిత, అభ్యుదయ కవి, ఎస్ టి యు నాయకులు కల్వకోలు మద్దిలేటి ని సంఘం సన్మానించినది. సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం పర్వత్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మట్టి వాసనల గుండెచప్పుడు వనమంచుపల్లె అని, అందులోని పాటలు సమాజ మార్పుకు, హితానికి పల్లె ప్రగతికి సోపానాలుగా ఉంటాయనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. ప్రతి పాటలోను ఒక సామాజిక దృక్పథం, పల్లె వాసనలు గుబాళించునని, ప్రజా చైతన్యంలో తుపాకీ తూటల్లా దూసుకుపోగలవని, నెర్రెలు బారిన నేలలో చురకత్తులు మొలిపించగలవని జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు అన్నారు. ప్రజాకవి, గాయకుడు, సంఘ నాయకుడు మద్దిలేటి మాట్లాడుతూ పల్లె జీవనం, అక్కడి ప్రకృతి కష్టజీవుల ఆవేదనలే ఈ పాటలకు స్ఫూర్తి అని అన్నారు. రవీంద్రభారతిలో గోరటి వెంకన్న, సిధారెడ్డి వంటి నాయకులు, సాహితీవేత్తల సమక్షంలో వనమంచు పల్లె పుస్తకం ఆవిష్కరించడం తర్వాత నేడు జిల్లా సంఘ భవనంలో ఎస్టియు కుటుంబ సభ్యులు ఇంత ఘనంగా సన్మానించడం మరియు బడి బతుకులు, విద్యా పోకడలపై తన కలం, గళం వినిపించాలని సభ్యులు కోరడం సంతోషదాయకం అన్నారు. స్టేట్ టీచర్స్ యూనియన్ ఆవిర్భవించి 80 వసంతాల ఉత్సవాలకు సిద్ధమైనదని అందులో ఉద్యమ సాంస్కృతిక వైభవాన్ని, ప్రజాగళాల గీతాలతో ఉత్సాహభరితం గావిస్తానని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు రమేష్, ప్రభాకర్, అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయం మార్చాలని వినతి



**మానపాడు జూన్ 20(జనంసాక్షి):**
మండలానికి చెందిన ఆర్ డబ్ల్యు ఎస్ కార్యాలయం ఎర్రవల్లి మండలంలోఉందని దీన్ని మానవపాడుకు మార్చాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్. పార్టీ నాయకులు మధు, రంగన్న కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలో కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.

## విశ్వేశ్వరయ్య పాఠశాల నూతన కమిటీ ఎన్నిక: చైర్మన్‌గా సాయిబాబా



**గద్వాల జూన్ 20 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్లో పాఠశాల విద్యా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో స్థానిక విద్యావేత్తలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. పాఠశాల విద్యా కమిటీ నూతన చైర్మన్‌గా శ్రీ సాయిబాబా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక విద్యాభిమానులను సభ్యులుగా ఎన్నుకుంటూ కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు సభ్యులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించాయి. నూతన కార్యవర్గ ఎన్నిక పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనుభవజ్ఞులైన వారితో కూడిన ఈ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల మరింత అభివృద్ధి సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. మహేశ్వర్ రెడ్డి,జి. విజయ మహన్, ఆర్. మహేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జి. విజయ్ మోహన్,కోశాధికారి గోవర్ధన్,యన్. భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తిమళ్లలో ఘనంగా 'జల మహోత్సవం'



**గుండుమాల్, జూన్ 20 (జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని భక్తిమళ్ల గ్రామంలో మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో జల మహోత్సవం జలజీవన్ మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష మాట్లాడుతూ గ్రామంలో ఓవర్ ట్యాంక్ నుండి నీళ్లు గ్రామంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటిని అందిస్తున్నామని, అందరు మిషన్ భగీరథ నీటిని త్రాగాలని, నీటిని వృధా చేయరాదాని చెప్పారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, గ్రామ సర్పంచ్ అనేం జ్యోతి శ్రీకాంత్, ఉప సర్పంచ్ అనేం లక్ష్మి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనేం చంద్రకళ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**



**వనపర్తి బ్యూరో జూన్ 20 (జనంసాక్షి):** రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు ప్రభుత్వం ప్రారంభించిన "వన మహోత్స వం" కార్యక్రమ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం కొత్తకోట మండలం ఖానాయపల్లి, అమడబాకుల గ్రామపంచాయతీలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలు మరియు నర్సరీలను సందర్శించిన అదనపు కలెక్టర్, పాఠశాలల్లో రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. పాఠశాలల నిర్వహణ తీరును సమీక్షించి విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదనంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణపై వివరాలు తెలుసుకుని, మొక్కలను నాణ్యతతో పెంచాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ఉమాదేవి, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- డీఈవో విజయ కుమారి**



**జడ్చర్ల, జూన్ 20 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి పిలుపునిచ్చారు. శనివారం వల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సీఎంఓ సుధాకర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు జలంధర్ నాయక్, ఇంతియాజ్, ఆంజనేయులు, మహమూద్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

**- కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహీనుద్దీన్**




**కొల్చారం, జూన్ 20(జనంసాక్షి):** ద్విచక్ర వాహనాలు కలిగి ఉన్న వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహీనుద్దీన్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలరని అన్నారు.

# తగ్గేదేలే అన్న పందుల ముఠా..

**- పోలీసుల 'రన్ రాజా రన్'.. బోర్డర్ దాటిన దొంగలు!**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతి నిధి జూన్ 20(జనంసాక్షి):** అలంపూర్‌లో గురువారం అర్ధరాత్రి పందుల చోరీ కలకలం రేపింది. సుమారు 8 మంది దొంగలు 36 పందులను వాహనంలో అపహరించగా, పోలీసులు సినీ ఫక్కీలో ఛేజింగ్ చేశారు. దొంగలు పోలీసులకు ముప్పుతిప్పలు పెట్టి, చివరికి కర్ణాటక సరిహద్దుల్లో వాహనాన్ని వదిలేసి పరారయ్యారు. అలంపూర్, శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో పందుల దొంగల ముఠా సినీ ఫక్కీలో హల్‌చల్ చేస్తూ పోలీసులకు తీవ్ర సవాల్ విసిరింది. 2026 జూన్ 18 అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అలంపూర్ పట్టణంలో సుమారు 8 మంది గుర్తుతెలియని వ్యక్తులతో కూడిన ముఠా అర్ధరాత్రి సమయంలో 36 పందులను దొంగిలించి ఒక వాహనంలో శాంతినగర్ వైపు బయలుదేరింది.పందుల పెంపకందారులు ఈ విషయాన్ని గమనించి, వెంటనే శాంతినగర్‌లో ఉన్న తమ బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.బాధితులపై దాడి తప్పించుకున్న దొంగలుశాంతినగర్ పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే దొంగల వాహనం అనుకోకుండా పంక్చర్ అయింది.అదే సమయంలో అక్కడికి చేరుకున్న బాధితుల బంధువులపై దొంగలు గాజు సీసాలు, రాళ్లతో దాడికి తెగబడ్డారు.అనంతరం పంక్చరైన వాహనాన్ని అలాగే వేగంగా నడుపుకుంటూ వెళ్లి, రామచంద్రానగర్‌లోని ఒక వీధిలో ఆ వాహనాన్ని వదిలేసి దొంగలు పరారయ్యారు.
అక్కడి నుంచి పారిపోయే క్రమంలో రాయచూర్ రోడ్డుపై ధర్మ అనే వ్యక్తికి చెందిన చికెన్ దుకాణం వద్ద నిలిపి ఉంచిన బొలెరో వాహనాన్ని దొంగలు దొంగిలించారు.
ఆ సమయంలో ఆ వాహనంలో సుమారు 250 కోళ్లు ఉన్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి దొంగల వాహనాన్ని సినిమా స్టైల్‌లో వెంబడించారు.పోలీసుల వేట తీవ్రమవ్వడంతో, దొంగలు తమ వెంట తెచ్చిన 250 కోళ్లను రోడ్డు పక్కన పారేసి, బొలెరో వాహనంతో కర్ణాటక సరిహద్దు దాటి పరారయ్యారు.దొంగలు కర్ణాటక ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు బలంగా అనుమానిస్తున్నారు.

# ఉమ్మడి మాగనూర్ మాజీ ఎంపీపీ అంజినమ్మ పాటిల్ కుటుంబాన్ని...
# హతమారుస్తామనీ బెదిరింపు ఫోన్....

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన గురుజాల్ శివరాజ్ పాటిల్**



**కృష్ణ, జూన్ 20 (జనంసాక్షి):** శుక్రవారం రాత్రి తనకు, ఫోన్ చేసి చంపేస్తామనీ..! కుటుంబాన్ని అందరీ సంగతి చూస్తాం అని.. ఫోన్ లో బెదిరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కృష్ణ మండలం గురజాలకు చెందిన శివరాజ్ పటేల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కృష్ణం మండలం గురజాల గ్రామానికి చెందిన వ్యక్తిని గత 15 సంవత్సరాలుగా రాజకీయ రంగంలో ప్రజలకు సేవ చేస్తూ ఉన్నాననీ పేర్కొన్నారు, గత కొంతకాలంగా కృష్ణ మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన రవిగౌడ్, సంతోష్ గౌడ్ ఉజ్జెలి శ్రీనివాసరెడ్డి, అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించి, పక్క రాష్ట్రానికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి వ్యతిరేకంగా నేను గత కొంతకాలంగా ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు వివిధ మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేశానని తెలిపారు. ఆయిన ఈ నెల 18న గురువారం అందాజు సమయం రాత్రి 9:30 నుండి 11 గంటల మధ్యలో ముగ్గురు వ్యక్తులు అనగా సురేష్ రెడ్డి, ఈశప్ప, భీమన్న నాకు ఫోన్ చేసి అరేయ్ లంజాకొడకా...?? మా బంధువులు అయిన రవి గౌడ్, సంతోష గౌడ్, వాళ్ళను ఇసుక కొట్టకుండా ఆపుతావురా..?? నిన్ను చంపెస్తాము...!!!.రా...?? నా కొడకా..?? పది ఎకరాలు భూమి పోయిన పర్వాలేదు అంటూ మీ కుటుంబ సంగతి కూడా తేలుస్తాం, అంటూ నానా బూతులు తిట్టారనీ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా మా అమ్మ అంజనమ్మ పాటిల్ మగనూర్ మండలానికి ఐదు సంవత్సరాలుగా ఎంపీపీగా, కృష్ణ మండలానికి జడ్పిటి సిగా, ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవా చేశారు. అలాంటి మా అమ్మ మహిళ అని చూడకుండా నానా బూతు.. మాటలు అసభ్యక రమైన పదజాలతో దూషిం చడం జరిగిందన్నారు.నా కుటుంబాన్ని బెదిరిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకో వాలని తీసుకొని రవి గౌడ్ వారిపై కూడా వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయగలరని డిమాండ్ చేశారు.

# బీరంగూడలో ప్రభుత్వ స్మశాన వాటిక స్థలం కబ్జాయత్నం విఫలం

**- తప్పుడు డాక్యుమెంట్లతో 10 కోట్ల ప్రభుత్వ స్థలానికి ఎసరు**

**- హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు**



**సంగారెడ్డి, జూన్ 20(జనంసాక్షి):** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్టకమాన్ ప్రాంతంలోని సర్వే నెంబర్ 993 కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న సుమారు రూ. 10 కోట్ల విలువైన దాదాపు 1500 గజాల ప్రభుత్వ స్మశాన వాటిక స్థలాన్ని తప్పుడు డాక్యుమెంట్లతో కబ్జా చేయడానికి చేసిన ప్రయత్నిస్తున్న వారిని గ్రామస్తులు అడ్డుకున్నారు. సుమారు రూ.10 కోట్ల విలువైన ఈ ప్రభుత్వ స్థలాన్ని రక్షించేందుకు గ్రామస్తులు ఐక్యంగా ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని గ్రామస్తులు వెంటనే రెవెన్యూ అధికారులతో పాటు హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలంతా కలిసి ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా తప్పుడు పత్రాలతో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే సహించబోమని హెచ్చరించారు.తప్పుడు డాక్యుమెంట్లతో స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించిన మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్‌లను గ్రామస్తులు అడ్డుకున్నట్లు తెలిపారు. విషయము హైడ్రా మరియు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించిన అధికారులు గ్రామస్తులకు న్యాయం జరుగుతుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. అనంతరం బీరంగూడ గ్రామ అధ్యక్షుడు అడెల్లి రవీందర్, మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, ప్రకాష్ రెడ్డి, రమేష్ గౌడ్ మాట్లాడుతూ...ఓ ప్రభుత్వ భూములను తప్పుడు డాక్యుమెంట్లతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వ స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, ప్రకాష్ రెడ్డి, రమేష్ గౌడ్, మాకం మల్లేష్, పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, చిన్న వీరేష్, పెద్ద వీరేష్, బంటు ప్రవీణ్, శివ, ఎడ్ల అశోక్, సారా నవీన్, మాకం భిక్షపతి, కుత్తడి ప్రభాకర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షకు మద్దతు కోరుతూ
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం

**- బీఎస్పీ, డిఎస్పి నాయకులకు వినతిపత్రం**





**రేవల్లి, జూన్ 20 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేయుట కొరకై అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, బహుజన సమాజ్ పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ, ముస్లిం కమిటీ నాయకులతో సమావేశమై రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపాలని వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ తల్పునూర్ గ్రామం జిల్లా కేంద్రానికి ఎక్కువ దూరంలో ఉన్నందున పాలనాపరంగా విద్య, వైద్యం, జీవనోపాధి పరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. మన గ్రామం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి కేవలం 13 కి. మీ ల దూరంలో ఉన్నందున గ్రామ అభివృద్ధికి ఎంతో సౌలాభ్యంగా ఉంటుందని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ఈ యొక్క గ్రామాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో కలిపే వరకు రిలే నిరాహార దీక్షకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

## ఈ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్తున్న
# మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి

**- అడ్డగోలు కథనాలతో ఆత్మాభిమానం చంపేస్తారా**

**- కుంభం శివకుమార్ రెడ్డి పై ఓ మహిళ లైంగిక వేధింపుల కేసు ఫాల్స్ కేసు కొట్టివేత**



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 20(జనంసాక్షి):** మాజీ డిసిసి అధ్యక్షుడు పేట ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి పై ఓ మహిళ చేసిన తప్పుడు ఆరోపణలు కొట్టి పారేసిన కుంభం శివకుమార్ రెడ్డి తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతంలో కర్ణాటక తెలంగాణలో కేసులు వేసినప్పటికీ అవి ఫాల్స్ కేసులంటూ ఎప్పుడో కొట్టేసారని నారాయణపేట పట్టణంలోని సివిఆర్ భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ తనపై చర్య తీసుకోలేదన్న అక్కసుతో సదరు మహిళ ఓ ప్రైవేటు పిటిషన్ వేసి ఇట్టి విషయాలకు ఎలాంటి సంబంధం లేని వారి పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి పేర్లను చేర్చిందన్నారు.సదరు మహిళ 10 కోట్ల రూపాయలు కావాలని బ్లాక్మెయిల్ రాజకీయం చేసిందని ఆయన అన్నారు.తన రాజకీయ భవిష్యత్తును సమూలంగా తుడిచి పెట్టేందుకై తనను ఢీకొనే శక్తి సామర్థ్యాలు లేని కొందరు రాజకీయ నాయకులు సదరు మహిళలు పావుగా వాడుకొని తన రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసేందుకై కుటీల పన్నాగాలు పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేను రాజకీయంగా ఓడిపోయి ఉండొచ్చు కానీ ఓ మంచి ఇంజనీర్గా ఓడిపోలేదని ఈ ప్రాంతానికి జయమ్మ చెరువుకు నీరు తెచ్చి జయమ్మచెరువుగా కాకుండా గంగమ్మ చెరువుగా తీర్చిదిద్దుతానని చెప్పుకొచ్చారు.గత ప్రభుత్వంలోని కొందరు నాయకులు జయమ్మ చెరువు చుట్టూ రాజకీయం చేసి పబ్బం గడుపుకున్నారని అన్నారు.ఇంతవరకు తనపై ఎలాంటి ఆరోపణలు చేసిన ఎంతగా కృంగదీసినా నారాయణపేట నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకెళ్లాను తప్ప కక్ష సాధింపు రాజకీయాలు ఎప్పుడూ నేను చేయలేదని చెప్పుకొచ్చారు. ఎక్కడ తనపై చేసిన ఆరోపణ రుజువు కాలేదని అక్కస్సుతో నా కుటుంబ సభ్యుల పేర్లను సైతం వాడుకుని లాగడంతో ఇక ఉపేక్షించేది లేదని ఇట్టి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి కేసుకు సంబంధించిన పూర్వపరాలకు ఫైళ్లను మీ ముందు ఉంచుతున్నానని తెలిపారు.ఒక మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా కనిపించుట లేదంటూ వాడే పదాలలో అర్థం లేదని, ప్రతి కుటుంబంలో నూతనంగా పెళ్లయిన దంపతులకు అమ్మగా మారే అవకాశం ఆ భగవంతుడు ఇచ్చే ఒక వరమని, ఎమ్మెల్యే పర్ణికమ్మ తల్లి కాబోతుందని విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో భాగంగానే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత బిడ్డ కావడంతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం 5 వేల కోట్లతో ఈ పథకం చేపట్టి త్వరలోనే నియోజకవర్గానికి సాగునీరు అందించి పచ్చటి పంట పొలాలతో సస్యశ్యామలం చేయనున్నట్టు తెలిపారు. మన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికమ్మ బంగారు పాదం కావడంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న 69 జీవో తో ఈ ప్రాంతం ఎత్తిపోతల పథకం నిర్మాణాత్మకమైన అడుగులు ముందుకు వేసిందన్నారు. అయితే పాలమూరుకు ఉన్న వలస కూలీల జిల్లా అన్న పేరును త్వరలో తొలగిస్తుందని వలసలు పోయే జిల్లా కాకుండా వలసలే ఇక్కడికి వచ్చేలా రాబోయే రోజుల్లో చూస్తారని గర్వంగా చెప్పుకొచ్చారు.

## నీట్ (యూజీ)-2026 పరీక్ష
# అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 20 (జనంసాక్షి):** జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.

**అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి:** 1.ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు, 2.ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, 3.రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో, 4.పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే

**పాటించాల్సిన సూచనలు:** 1.అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. 2.ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి. 3.పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.

**నిషేధిత వస్తువులు:** 1.స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు. 2.ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీట్ (యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

**- రాష్ట్ర మైనార్టీ గురుకుల విద్యా సంస్థల్లో అన్ని సౌకర్యాలు కల్పన**
**- మైనార్టీ విద్యార్థులు కష్టపడి గురుకుల పాఠశాలల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు పేరు తేవాలి**
**- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్**




**మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 20 (జనంసాక్షి):** చదువుతోనే ఉజ్వల భవిష్యత్ అని, విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం బోయపల్లిలో 20 కోట్ల రూపాయల తో నూతనంగా నిర్మించిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల భవనం 1 ను,2 కోట్ల 10 లక్షల రూ లతో నిర్మించిన బాలికల వసతి గృహం భవనంను రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, ,ప్రభుత్వ రంగ సంస్థల శాఖా మంత్రి మహ్మద్ అజారుద్దీన్ , ప్రభుత్వ విప్,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం మైనార్టీ విద్యార్థుల సంక్షేమం కు కృత నిశ్చయం తో పని చేస్తుందని అన్నారు మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ,జీవితంలో స్థిర పడాలంటే చదువు చాలా ముఖ్యం. అన్నారు ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు .

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...**

గత ప్రభుత్వ పాలనలో మైనారిటీ పాఠశాలలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. గతంలో గురుకుల పాఠశాలలకు 60:40 నిష్పత్తిలో నిధులు మంజూరు చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పూర్తిగా వినియోగించలేదని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించి నిధులు విడుదల చేయించామని తెలిపారు. మహబూబ్ నగర్ ఎం.పి.డి.కె అరుణ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపు, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకుల విద్యా సంస్థ ల సొసైటీ వైస్ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ ఫహీం ఖురేషి ,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి షఫియుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ అనితా మధుసూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలుంటే సంకోచించవద్దు.. నేరుగా తెలియజేయండి

**- యూనిఫామ్‌కు గౌరవం తీసుకొచ్చేలా విధులు నిర్వహించాలి**
**- పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సంక్షేమంపై అదనపు ఎస్పీ ప్రత్యేక సూచనలు**
**- పరేడ్ ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, ఐక్యత పెంపొందుతుంది**
**- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**





**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 20 (జనంసాక్షి):** సమస్యలుంటే సంకోచించవద్దు... నేరుగా తెలియజేయండి... పోలీస్ యూనిఫామ్ కు గౌరవం తీసుకువచ్చేలా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హైరార్కీ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, అధికారులు ఇచ్చే ఆదేశాలను ప్రతి పోలీసు సిబ్బంది విధిగా పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో కొన్నిసార్లు 10 నుంచి 12 గంటలపాటు పనిచేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు పరేడ్ ద్వారా శారీరక, మానసిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. యూనిఫామ్ అంటే కేవలం దుస్తులు మాత్రమే కాదని, అది పోలీసు శాఖలోని యూనిఫార్మిటీ, క్రమశిక్షణ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది యూనిఫామ్‌కు ఉన్న గౌరవాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మహిపాల్ మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఆయన లేని లోటును వారి కుటుంబానికి ఎవరూ భర్తీ చేయలేరన్నారు. ఇలాంటి అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రతి పోలీసు ఉద్యోగి శాలరీ ప్యాకేజీ సౌకర్యం కలిగిన బ్యాంకు ఖాతాను కలిగి ఉండేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా హోంగార్డు సిబ్బంది కూడా హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకులు అందిస్తున్న శాలరీ ప్యాకేజీల్లో తమ ఖాతాలను మార్చుకోవాలని సూచించారు. ఈ ప్యాకేజీల ద్వారా లభించే ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు అనుకోని ప్రమాదాల సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తాయని తెలిపారు. అదనపు ఎస్పీ పోలీసు సిబ్బందికి ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో మొదట కొంత లాభం వచ్చినట్లు చూపించి ఆకర్షిస్తారని, అనంతరం భారీ మొత్తంలో ఆర్థిక నష్టాలు ఎదురై తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా కొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య వంటి దురదృష్టకర నిర్ణయాలకు కూడా పాల్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని సూచించారు. అలాగే, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి నేరుగా తెలియజేయాలని అదనపు ఎస్పీ సూచించారు. సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరేడ్‌లో డియస్పి ప్రసన్న కుమార్, ఆర్‌ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది : మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**- రైతుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం..**
**- బీఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట..**
**- రైతుబంధు, రైతుబీమాతో రైతుకు భరోసా కల్పించాం..**
**- మాజి డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి**




**మెదక్ జూన్ 20 (జనంసాక్షి):** తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు.శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రం నిర్దేశించిన కోటా మేరకే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం 70 లక్షల మంది రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేయగా, ప్రస్తుతం రైతులను సంక్షోభంలోకి నెట్టే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. రైతులు పండించిన ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతే కేంద్ర బిందువుగా పాలన సాగిందని, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలతో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.రైతుల ఖాతాల్లో నేరుగా లక్ష కోట్లకు పైగా జమ చేసి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల సమయంలో అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులెత్తేయడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. పంటల కొనుగోళ్ల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తోందని ఆరోపించారు.గతంలో కేంద్రం కొనుగోలు చేయని పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు.ఇప్పుడు కేంద్రం కోటా మేరకే కొనుగోలు చేస్తామనడం అత్యంత బాధాకరమని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని చెప్పారు.తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి.కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి.ఉదయ్ కుమార్,జుబెర్ అహ్మద్, నాయకులు కృష్ణ గౌడ్,లింగారెడ్డి, కిష్టయ్య,భీమరి. కిషోర్,పట్లోరి. రాజు,మోహన్ నాయక్,సాయి ఉన్నారు.

# ఇంత పెద్ద ఆస్తిని లక్షకు రెంట్‌కు ఇవ్వడం సరికాదు..

**- మున్సిపల్ శాఖకు నిర్వహణ చేయడానికి సాధ్యం కాకుంటే మహిళా సంఘాలకు.. కుల వృత్తుల వాళ్లకు ఇవ్వండి**
**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శిల్పారామంను సీనియర్ నాయకులతో కలిసి పరిశీలన చేసారు**

**మహబూబ్‌నగర్ రూరల్ జూన్ 20 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పరామం ప్రాంతాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. నిర్వహణ కష్టమవుతుందని సాకుతో పార్టీ నాయకులకు అప్పనంగా అప్ప జెప్పెందుకు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన శిల్పారామంను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తక్కువ ధరలో కులవృత్తులతో పాటు చేనేత కార్మికులకు దుకాణాలను ఇవ్వాలని, మధ్యతరగతి వాళ్లకు అందుబాటులో చిన్నచిన్న ఫంక్షన్లు చేసుకునేందుకు కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేస్తే రెండున్నర ఏళ్లుగా వృథాగా ఉంచారని మండిపడ్డారు. ఒకరోజు ఫంక్షన్ చేసుకునేందుకు 30 నుంచి 40 వేల రూపాయలు వసూలు చేసే కార్పోరేషన్.. శిల్పరామం ప్రాంతమంత ఏడాది మొత్తాన్ని లక్ష 80వేలు అప్పగించడం విడ్డూరగా ఉందన్నారు. టూరిజం ప్రాపర్టిని.. మున్సిపల్ కార్పోరేషన్ ఎలా లీజుకు ఇచ్చిందో అదికారులకే తెలియాలన్నారు. నిర్వహణ కష్టం ఐతుందని శిల్పారామం ను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వవద్దని డిమాండు చేశారు హైదరాబాద్ కు దీటుగా శిల్పారామం నిర్మాణం చేసాము అని కులవృత్తులతో పాటు చేనేత కార్మికులకు తక్కువ ధరతో ఇవ్వాలని షాప్ నిర్మాణం చేశామ అన్నారు మధ్యతరగతి వాళ్లకు చిన్న చిన్న ఫంక్షన్లు తక్కువ ధరతో ఇవ్వాలని కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేసాము దీని పక్కన చిన్న పిల్లల పార్క్ నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేసాము.. ఎందుకు పనులు నిలిచిపోయాయి మంత్రి చెప్పాలి టూరిజం డిపార్ట్మెంట్ శిల్పారామం నిర్వహణ బాధ్యతలు మున్సిపల్ కార్పొరేషన్ ఇవ్వకుంటే ముందే లోలోపల ప్రైవేట్ వ్యక్తులకు లీజ్ కు ఇచ్చారు మున్సిపల్ వాళ్లకు చేత కాకుంటే టూరిజం శాఖకు వెనక్కు ఇవ్వండి వాళ్ళు చూసుకుంటారు.. ఇక్కడ పని చేసే వాళ్ళను తీసివేసి నిర్వహణ భారం ఐతుందని చెబుతున్నారు.చెరువు కట్టల మీద ముడా నిధులతో షాపుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధం..రెవిన్యూ యాక్ట్



కింద అధికారుల నుంచి రికవరీ చేయిస్తాము హాస్పిటల్ నిర్వహణ మాకు భారం ఐతాడని ప్రైవేట్ వేళ్ళకు ఇస్తారనే అనుమానం వస్తుంది. రూ. 500 కోట్ల టెండర్ పిలిచి ఆస్పత్రి భవనంలో వసతులు కల్పించడం లేదు పదవులు ఇవ్వలేదని చెప్పి ప్రజల్లో చులకన చేసేందుకు మీకు టెండర్లు ఇచ్చారు...వాళ్లకు పదవులు ఇవ్వాలి అనుంటే రాష్ట్ర స్థాయిలో ఇవ్వొచ్చు..కేవలం వాళ్ళను అప్రతిష్ట పాలు చేసేందుకు టెండర్లు లోలోపల చేసి శిల్పారామం ఇచ్చారు. ఇష్టానుసారంగా పేమెంట్ చేస్తున్నారు.. బిల్లులు మంజూరు చేసేందుకు ముక్కు పిండి 10 శాతం డబ్బులు తీసుకుంటున్నారు.. ఏసీబీ అధికారులు దృష్టి సారించాలి.మహబూబ్ నగర్ పట్టణ ప్రజలతో పాటు..అధికారులు చుడండి .. ఇంత పెద్ద ఆస్తిని లక్షకు రెంట్ కు ఇవ్వడం సరికాదు. మున్సిపల్ శాఖకు నిర్వహణ చేయడానికి సాధ్యం కాకుంటే మహిళా సంఘాలకు.. కుల వృత్తుల వాళ్లకు ఇవ్వండి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు జ్యోతి, సత్యం, నవకాంత్, ఈశ్వరయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సీనియర్ నాయకులు జహంగీర్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, సాయిలు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు

**- ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కష్టాలే ఉంటాయనీ ఆనాడే బీఆర్ఎస్ చెప్పింది**
**- 7000 మంది రైతులు చనిపోతే రైతు బీమా రాలేదు**




**భూత్పూర్, జూన్ 20 (జనంసాక్షి):** మహబూబ్నగర్ జిల్లా. భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు విషయంలో చేతులెత్తేసింది. కేంద్రం ఎంత కొంటే అంతే కొనుగోలు చేస్తాం మా వల్ల కాదంటూ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల రైతుల పట్ల ప్రేమ లేదు. రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో శ్రద్ధ లేదు. ఎన్నికల ముందు డిక్లరేషన్ పేరిట రైతులకు అనేక హామీలు ఇచ్చారు. ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రభుత్వం రైతుల మీద కక్ష్య కట్టింది. రైతులు అరిగోస పడుతున్నారు. ఎప్పుడెప్పుడు ఈ ప్రభుత్వం పోతదా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రెండున్నర ఏళ్లలో మూడుసార్లు రైతు భరోసా కాంగ్రెస్ ఎగ్గొట్టింది. రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను దగా చేసింది. కెసిఆర్ ప్రభుత్వంలో 93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినం.. ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందని పాలకుల కు ఆలోచన లేదు. కాంగ్రెస్ పరిపాలన గురించి ప్రజలకు అర్థమైంది. పాలన ఎప్పుడు అయిపోతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. పాలమూరులో లక్ష ఎకరాల నుండి 8 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెంచినం.కాంగ్రెస్ కొత్తగా ఒక్క ఎకరా కూడా సాగునీరు ఇవ్వలేదు. కెసిఆర్ కృషివల్లే లక్షల టన్నుల ధాన్యం తెలంగాణలో దిగుబడి వస్తుంది. పండించిన పంట కొనడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు.చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా అందడం లేదు. 7000 మంది రైతులు చనిపోతే రైతు బీమా రాలేదు. రైతు బీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతుంది.రైతు చనిపోతే దినాలలోపే రైతు బీమా డబ్బులు జమ అయ్యేటివి.. మంచిగా నడుస్తున్న స్కీం లను కొనసాగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. తెలంగాణ సమాజం మీద రైతుల మీద ఎందుకు కక్ష్య పెంచుకున్నారు.ప్రభుత్వం చెప్పిన ఎనిమిది రకాల సన్నాల విత్తనాలను తెలంగాణ అంతా సప్లై చేసే అవకాశం ఉందా.?

# విద్యార్థుల ఆత్మబంధువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**- పటాన్చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారి..438 మంది 10వ తరగతి ప్రతిభావంతులకు సైకిళ్ల పంపిణీ.**
**- 35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల కొనుగోలు..**
**- పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని ఆరంభించారు**



**పటాన్చెరు, జూన్ 20 (జనంసాక్షి):**
పటాన్చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారి 2025 - 2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించిన 438 విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల పంపిణీ చేపట్టారు.



శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలు, 89 ప్రైవేటు పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 మంది విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనకు మరింత ఉత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణా తరగతులతో పాటు పరీక్షా సామాగ్రి పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అనంతరం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు సైతం పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు.

ఈ విద్యా సంవత్సరం నుండి వినూత్నంగా సైకిల్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళు కొనుగోలు చేసి అందించడం జరిగిందని తెలిపారు.

విద్యార్థినీ, విద్యార్థులకు పదో తరగతి జీవితం మలుపు తిప్పే కీలక దశ అని శ్రీశ్రీ పేర్కొన్నారు. పదో తరగతిలో సాధించే ఫలితాలే భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది అవుతాయని, లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్ కోసం తమవంతు సహకారం అందిస్తూనే ఉంటామని తెలిపారు.

విద్యారంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, విద్యార్థులకు





ఆత్మబంధువుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల విద్యాశాఖల అధికారులు, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.